Regd. No. H. 18.

ఏడిప్రతి 30 పైసలు

శుక్రవారం 14-1-72

మా ఖాతాదారులందరికి
సంక్రాంతికి మాహృదయపూర్వక
శుభాకాంక్షలు
★ ★ ★
వానపి ప్రొవిషన్‌స్టోర్స్
స్టోహవుస్‌పేట - నెల్లూరు
టెలిఫోన్: 917.

శుభోదయం

స్థాపకులు : నెల్లూరు వారిక్యామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 2

సంక్రాంతి శుభాకాంక్షలతో
శ్రీకృష్ణా ఫ్యాన్సీ అండ్
బుక్ సెంటరు
(ఏనాయకనిమా ఎదుట)
10/563 ట్రంకురోడ్డు – నెల్లూరు
ప్రొప్రయిటరు:
డి. కన్నయ్య.

హైదరాబాదులో అడ్‌హాక్ పంపకాలు - నెల్లూరులో ఎగబడుతున్న అభ్యర్థులు



అడ్‌హాక్ కమిటీ అధ్యక్షత గునుపాటికి మోదమిక్కే!

అనం వెంకటరెడ్డిగారి అభ్యర్థిత్వం ఖాయమట!

దొంగలు దొంగలు వూళ్లు వంచుకున్నట్టు, జిల్లాకాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని మూడు గ్రూపులుగా హైదరాబాదులోనే వంచుకున్నారు. అభ్యర్థుల సిఫారసుకు కమిటీ సమావేశం 17 తేది జరగబోతున్నది. ఇంతవరకు గాలిలో వినికిడిగా వుంటుండిన అనం వెంకటరెడ్డిగారి అభ్యర్థిత్వం ఖాయమైంది. –ఇపి ఈవారం ముఖ్య విశేషాలు వదంతులు, వూహాగానాల రూపంలోవున్న విషయాలను నమ్మేట్టుంటే ఇంకా అనేక విశేషాలున్నాయని చెప్పాలి!

మేమిదివరకే చెప్పాము – నాయకులు వ్యక్తుల్ని వదిలేసి, నిర్దయాలంటూ ఏ హైదరాబాదులోనో, ఢిల్లీలోనో చేసేసుకుంటున్నారని చెప్పాము. అది అక్షరాలా నిజమని అడ్‌హాక్ కమిటీ నిర్మాణం విదితం చేస్తుంది. ఈ కమిటీ సభ్యులుగా నియమింపబడివారుకూడా మనవలెనే తమ పేర్లను పత్రికలలో చదువుకొనివుంటారు, అంతే ముందుగా వారికికూడా తెలియదన్న మాట వారి అంగీకారంకూడా పొందకుండానే జరిగిందన్నమాట. ఇటువంటి విషయాల్లో తమకు తెలియకుండా జరిగినా ఏదో ఒక పదవి లభించిందని అంగరూ దంకలెగరవేసేవాళ్లుండరు, అందరూ ఒనవన్నలు కాలేరు; వ్యక్తిత్వం కలిగినవాళ్లు కూడా వుంటారు సుందరాచారిగారి వుదంతం ఈ విషయాన్ని వ్యక్తం చేస్తుంది.

ఈ అడ్‌హాక్ కమిటీ ప్రవాసం అస్థిర దాయకంగానేవుంది. క్రిందపడి 'సామరస్యంగా' స్థానాలను వంచుకున్నారు. ఈ సభ్యత్వాల్లో వీముందిలే అనుకున్నట్టుంది; అందువల్లనే సులభంగా పరిష్కారమైంది.

—కొరవ 7 పేజీలో

'కార్యదర్శిత్వంతో నాకు నిమిత్తంలేదు'

—శ్రీ సుందరాచారి ప్రకటన

జిల్లా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఒకరైన శ్రీ ఎం. సుందరాచారి ఈ ప్రకటన చేస్తున్నాడు –

"కాంగ్రెసు సంస్థ రెండు పార్టీలుగా చీలిపోయి నప్పటినుంది నేను కాంగ్రెసు (ఒ) సభ్యుడనిగానే వుంటున్నాను. నాకు కాంగ్రెసు (ఆర్) తో వీలాటి సంబంధమూలేదు. అటువంటి పరిస్థితులలో నాకు తెలియకుండా, నాతో సంప్రదించకుండా, నా సమ్మతి లేకుండా, నన్ను నెల్లూరు జిల్లా కాంగ్రెసు(ఆర్) అడ్‌హాక్‌కమిటీ కార్యదర్శిగా నియామకం చేయడం నాకు ఆశ్చర్యాన్ని, విభ్రాంతిని కలుగ చేసింది. నాకు ఆ కార్యదర్శి పదవితో ఎటువంటి నిమిత్తములేదు. ఈ విషయము పి పత్రికా ముఖముగా తెలియ చేయ గోరుచున్నాను."–

WISHING YOU A HAPPY PONGAL!

▲

D C M

APPROVED RETAIL SHOW ROOM

▼

TRUNK ROAD - NELLORE.

URVASI

TEXTILES SHOW ROOM

&

TATA TEXTILES

APPROVED RETAIL SHOW ROOM

TRUNK ROAD - NELLORE

మాఖాతాదారులకు, మిత్రులకు
శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక
సంక్రాంతి శుభాకాంక్షలు

మాడరక స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు.

Phone; 421. Estd: 1944.
డీలర్లు: బెన్జి, మెట్టూరు.

విశాఖపట్నం మునసబ్ కోర్టులో

O. S. 81/68 E. P. 81/71

గరుడాచల్మీ రనయమ్మ —వాది
బయవల్లి రామారావువగైరా. ప్రతివాదులు

విశాఖపట్టణము మునిసిపాలిటి ఆల్ది వురమువార్డు, మొఘల్రోడ్డుకు ఉత్తర దిశను వున్నటువంటిన్ని 47 వ నెంబరు బ్లాకులోచేరి టి.యస్. నెం. 1678 సూర్యా బాగు layout లో 77వ నెంబరు ప్లాటు అయు 245 చదరపు గజములు విస్తీర్ణం కలిగి, డోర నెం. 28-15-29 కలిగి 208 మీటరులగల డాబాసంయుక్తమైన ఇల్లు వేశ నము 16-2-72 తేదిన ప్రైకోర్టువారి యెడుట వేలము జరుగును.

—కె. సూర్యారావు,
వాది అడ్వకేటు.

కాకినాడ II అడిషనల్ సబ్ కోర్టులో

O. S. 128 of 70 E.P: 136 of 71

కందికట్టు బాలాత్రిపురసుందరమ్మ-వాది.
బొగ్గవరపు సుబ్బారావు వగైరాలు
—ప్రతివాదులు.

ఈ నెంబరు డిక్రీబాక్రీందను ప్రతివాదులు కాలాకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు 23-2-72 తేదిన ప్రతివాది వాదిపేరను 4-7-66 తేదిన రూ. 16000 లకు వ్రాయించియిచ్చిన తనఖా బాకీకిలోబర్చి వేంకాబడును. వివరములు వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొనవలెను.

షెడ్యూలు: తూర్పుగోదావరిజిల్లా కాకినాడ రిజిష్ట్రారులో చేరిన కాకినాడ మునిసిపాల్టిలోని కాకినాడ గ్రామంకాలాకు ప్రతివాదుల కా.పాత ఎం.సి. నెం. 7/2910 రు ప్రస్తుతం ఎం.సి. నెం. 14/6888 గల 14 వార్డు డోరు నెం. 28-7-29 గల నివేశన స్థలంతందలిమేడభవంతికి హద్దులుఃకొల్లలు వివరం 1-వప్రతికి హద్దులు: [తూ] 15 గజములు 2-6 లు లేక (1447 శె. మీ.) దివ్వారి వెంకట్రాజుగారి యిల్లు [ద] గ. 10-6-0 లేక (929 శె. మీ.) దివ్వారి వాదివిధి గ. 15-2-6 లు లేక (1447 శె. మీ.) లేదు సూర్యనారాయణగారి ఇల్లు [ఉ] గ. 10-0-6 లు లేక (929 శె.మీ:) వలుకూరి సుబ్రహ్మణ్య బాపిరాజుగారి ఇల్లు యీ దిగువ 2-వ ప్రతి యీ హద్దులమధ్య స్థమైన 158½ చ. గ. స్థలం మేడ భవంతిన్ని, 2-వ ప్రతికి హద్దులు: [తూ] గ. 2'0-0 లేక (183 శె. మీ.) దివ్వారి వారినందు [ద] గ. 1-1-6 లు లేక (136 శె మీ.) పై 1-వ ప్రతి [ప] గ. 2-0-0 లు లేక (183 శె. మీ.) వలుకూరి వారి స్థలం [ప] గ. 1-1-6 లు లేక (136 శె. మీ.) దివ్వారివారి స్థలం యీ హద్దులమధ్యస్థమైన 3 చదరపు గజములు స్థలమున్ను దెరసి రెండుప్రతులు కాలాకు అస్తులు 1-వ ప్రతిలోని మేడభవంతి పై కవ్వ తలువులు ద్వారబంధములువగైరాలు నవో పై తనఖాకులో బర్చి వేలము కాబడును. వాదికిమ్మతు తనఖాకు లోబర్చి రూ. 2000 లు ప్రతివాదుల కిమ్మతు రూ. 45,000 లు, అమినా కిమ్మతు రూ. 30,000 లు.

—గోగులపాటి రామమోహన్,
వాది అడ్వకేటు.

బలాది లేహ్యం

నరముల బలహీనత; గుండెదడ; బ్లడ్ ప్రషరు; నిక్కాక, దాతువ్యత్యము మొదలగు నవి పోగొట్టి వీర్యశక్తి; రక్తపుష్టి, బలమును కలిగించు వరప్రసాదము.
400 గ్రాముల సీసా రూ. 11-50 లు
200 గ్రాముల సీసా రూ. 6-00 లు
పోస్టేజి ప్రత్యేకము.

జనార్దన ఆయుర్వేద నిలయం
కలువాయ (పోస్టు) - నెల్లూరు (ఎ.పి.)

విజయవాడ ప్రిన్సిపల్ మునసబ్ కోర్టులో

E. P, 72 of 71 O. S. 493 of 69

నలాది రాజరత్నం —డి. హనో (వాది)
కటుకూరి వెంకట్రావు ఎద్వర్డు —జె. డి. (ప్రతివాది).
— వేలం ప్రకటన —

ఈ నెంబరు డిక్రీహోల్డరుకు బడ్డిమెంటు డెబ్టు తనకా యిచ్చినటువంటిన్ని ఇప్పు కాబడినటువంటి వేలంకావలసినటువంటిన్ని యింటి వివరం: కృష్ణాజిల్లా, విజయవాడ సబ్‌రిజిష్ట్రారువారి యిలాకా విజయవాడ అరండలుపేటలో యున్నటువంటిన్ని ప్రస్తావాదికి హక్కుభుక్తములుకలిగినటువంటిన్ని మునిసిపల్ వార్డు నెం. 22, రెవిన్యూవార్డు నెం. 9 బ్లాకు నెం. 18 ఎఆ. బి. యస్. నెం. 652 ఆసిస్మెంటు నెం. 16248 క్రొత్త డోరు నెం. 21/339 ప్రస్తుత పు డోరు నెం 21/448 గల ఇంటికి హద్దులు [తూ] కూర్మయ్యపిది 38' [ద] పాకల పాటి సామ్యూల్ స్థలం 33' [ప] సంగల చెన్నయ్య స్థలం 33' [ఉ] అన్నదాన సమాజంరోడ్డు 33' ఈ హద్దుల మధ్య చ. అ. 123-3, చ. మీ. 102-973. అమీనావాల్యు రూ. 9000 లు, డి. హో. వాల్యు రూ. 5000 లు. 31-1-72 తేదీ ఉదయం 11 గంటలగాయతు సాయంత్రం 5 గంటలవరకు ప్రైకోర్టులో వేలం కాబడును. గాని వలయువారువచ్చి పాడుకొనవచ్చునని యిందుమూలముగా తెలియ పర్చడమైనది.

—జాఫర్ షరీఫ్, అడ్వకేటు.

కావలి డి.ము. కోర్టులో

వరంగల్లు అసలు 260/1970

E.P. 48/1971 E A. 391/1971

రమ్మ కొండయ్య —వాది
1. పోతిపోగు పీసయ్య 2. డిటో సింగయ్య
—ప్రతివాదులు.

ఈనెంబరులో ప్రతివాదులు కా. ఇప్పు కాబడిన స్థిరాస్తిని యాలంపక్రటనలు నిర్ణయించవలసియు స్థిరాస్తి యాలంలో వాది పాటుపెట్టుకొనుటకు పర్మిషన్ యిప్పించవలసియు కోరియున్నందున ప్రతివాదులకు నోటీసులు నిమిత్తం 19-1-72 తేదికి వాయిదా వేయబడియున్నది ప్రతివాదులు అదినం పగలు 11 గంటలకు హాజరై తమకుగల ఆక్షేపణలను కోర్టులో తెలువుకొనవలసినది లేనియెడల యక్ష పార్టిగా తీర్మానించబడును.

—జి, దశరథరామయ్య,
వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 78 of 70 O. S. 16 of 70

కోడూరు సుందరరామిరెడ్డి — పిటీషనరు.
పాశెపు దశరథరామిరెడ్డి-రెస్పాండెంటు

ఈ డిక్రీబాక్రీకిగాను రెస్పాండెంటు తా॥ పూడివర్తి గ్రామంలోని సర్వే నెం. 271 య 4-72 ట్టు, నెం. 272 య 7-90 ట్టు నెం. 273 య 4-23 ట్టు కల్లు ఎ 16-85 ట్టులోని యి 3-41 ట్టు మాగాణి భూమిని ప్రైకోర్టువద్ద 17-1-72 తేదిన వేలం చేయబడును. డిక్రీదారు విలువ రూ. 4000 అమీనా విలువ రూ. 13640 లు.

— మేనకూరు ఆదిశేషారెడ్డి,
పిటీషనరు అడ్వకేటు.

జిమ్మార్కైపు

శ్రీ విరోధికృతు పుష్య బహుళ త్రయోదశి శుక్రవారం 14-1-1972

బంగపిత

బంగ్లాదేశ్ 'చరిత్ర తలుపుదట్టి లోపలి దిరకిలో గదిగదిలో మూల్లూ విన వచ్చేనొకలో అశాకర్పూరదీపాన్ని వెలిగించిన నవీన రాజర్షి'– బంగపిత షేక్ ముజిబుర్ రహ్మాన్ తన జన్మభూమిపై స్వేచ్ఛగా, స్వచ్ఛంగా ఊపిరి పీల్చుకున్నాడు. మృత్యుగహ్వారంనుండి, పాక్ కిరాతకుల కరాళదంష్ట్రానుండి బయటపడి, తనకోసం పాక్‌పాలకులు త్రవ్వి వుంచిన గోతిని దాటుకుని, సురక్షితంగా యిల్లుచేరాడు; రణంలో, మరణంలోను అజేయుడనిపించుకున్నాడు. బాంగ్లాదేశ్ ప్రధానమంత్రిత్వం చేపట్టి, ఆదేశ భవిష్యత్ రూపకల్పనకు వుద్యుక్తుడైనాడు.

బంగ్లాదేశ్ రంగవల్లికలతో, అనందవల్లరులతో, సంబరాల తోరణాలతో, పొంగిపొర్లిన హర్షవర్షధారలతో తన ప్రియతమ నాయకుడికి స్వాగత మిచ్చింది. ప్రాణానికి ప్రాణమొడ్డి పోరాడిన భారత దేశం తన స్నేహితుణ్ణి సాదరసోదర భావంతో కౌగలించుకున్నది. ఇది చరిత్ర మరదిపోలేని సుదినం.

స్వాతంత్ర్యానికి సంకెళ్లు తెగడం, నియంతృత్వానికి కారాగారం ప్రాప్తించడంఒకే సమయంలో సాకారమైనాయి. ప్రజాస్వామ్య దేశాలు, సభ్య మానవకోటి ఈ వేడుక మానికి హర్షం ప్రకటిస్తున్నాయి. తూర్పు జర్మనీ,మంగోలియా,బల్గేరియా,పోలెండు దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించాయి. ఇండొనీషియాకూడా తన వైఖరిని మార్చుకుని, రేపోమాపోగుర్తించే సూచనలు కానవస్తున్నాయి. బంగ్లాదేశ్ అప్రతిహతమైన వాస్తవం. ఈ వాస్తవాన్ని ప్రపంచ దేశాలు యెంత త్వరగా గుర్తిస్తే అంత ర్జాతీయ సౌహార్ద్రతకు అంతమందిది.

అయినా అమెరికా ప్రభుత్వ విధానంలో మార్పువచ్చే సూచనలు కన్పించడంలేదు. ప్రజాస్వామ్య పరిరక్షణమే తన ధ్యేయంగా ప్రకటించుకునే అమెరికా ప్రభుత్వం 7 కోట్ల బంగ్లాదేశీయుల ప్రగాఢాభిష్టాన్ని గమనించలేని గ్రుడ్డిదయింది! అమచ్చ అమెరికా నొసటన శాశ్వతంగా నిల్చిపోతుంది; భావితరాలవారు ధిక్కరించుకునే విధంగా మిగిలిపోతుంది.

పాకిస్తాన్‌తో బంగ్లాదేశ్ ఏదో విధమైన సంబంధం కల్గివుండాలన్న భుట్టో దురాశను ముజిబ్ మొగ్గలోనే త్రుంచివేశాడు. బంగ్లాదేశ్‌ను పునర్నిర్మాణంలోనే అంతం చేయడానికి కాయశక్తులా ప్రయత్నించిన పాకిస్తాన్, యిప్పుడు సంబంధాలను కోరుతున్నదంటే - దాని వెనుకవున్న ఏన్నాగం యెంత ప్రమాదకరమైందో గమనించవచ్చు. ముజిబ్ గొప్ప రాజనీతిజ్ఞతతో దాన్ని అధిగమించాడు. అదే సమయంలో పాక్ ప్రజలపట్ల తన కెలాంటి ద్వేషభావమూలేదని ప్రకటించి, తన విశాలదృక్పథాన్ని ప్రపంచితం చేశాడు. వెనువెంటనే ఢిల్లీలో - భారత దేశంతో బంగ్లాదేశ్ మైత్రి చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించాడు; తన దేశవిముక్తికి అకుంఠిత దీక్షతో పోరాడిన భారత దేశానికి కృతజ్ఞత ప్రకటించాడు.

ముజిబ్ పాలనలో బాంగ్లాదేశ్ మూడు పువ్వులు, ఆరుకాయలు కాగలదన్న ఆశ చిగురించింది. ప్రజాస్వామ్యం, సామ్యవాదం ఆశయాలుగా అవతరించిన బంగ్లాదేశ్ అచిరకాలంలోనే కాలానుకూలగలదన్న ఆశాభావం కల్గుతూంది. ఎందుకు సామ్యవాద దేశాల సహాయ సహకారాలు యెల్లప్పుడూ లభ్యం కాగలవుకూడా!

ముజిబ్ విడుదల త్వరితంగా జరుగకపోతే బాంగ్లాదేశ్‌లో ఏ విపత్కర పరిణామాలు సంభవిస్తవోనని అందోళన సర్వత్రా కల్గుతుండినది. పాలన అయన నాయకత్వం క్రింద కాకపోతే బాంగ్లాదేశ్ ఛిన్నాభిన్నమై పోగలదనే సందేహాలు కలిగాయి. సామ్యవాద సిద్ధాంతానికి అంకితమైన నాయకుడు ముజిబ్ గనుక, అయన నేతృత్వంలోనే బాంగ్లాదేశ్ స్థిరపడగలదని ఆశించాము. ఆ ఆశ నెరవేరింది. బాంగ్లాదేశ్ నిర్మాణం ముజిబ్ భుజస్కంధాల మీద విశ్వాసంతో వాలింది.

ముజిబ్ అధిపత్యంలో వున్న బాంగ్లాదేశ్ భారతదేశానికి యెన్నో విధాల సహాయకారి కాగలదు. తూర్పున ఒక స్నేహితుణ్ణి కలిగివుండడం దేశభద్రతదృష్ట్యా మనకు శ్రేయోదాయకమే కదా!

ముజిబ్ విడుదలతోనే బంగ్లా విముక్తి పరిపూర్ణమైంది; సమగ్రమైంది. తన 'బంగారు బంగ్లా'లో కాలుపెట్టిన క్షణాన్నే బంగ్లాదేశ్‌కు నిజమైన స్వాతంత్ర్యం లభించింది; భారతదేశ దీక్ష సఫలీకృతమైంది.

డాలరు బలంతో ప్రపంచాన్ని శాసించగలననుకున్న అమెరికా, తుపాకి గుండులోంది అధికారాన్ని సాధించాలని ఆశిస్తున్న చైనా, ప్రజావాహినికి యెదురీది నిరంకుశత్వంతో అధిపత్యం చెలాయించగలనని ఆశపడిన పాకిస్తాన్ యిప్పటికే ప్రపంచ దృష్టిలో చెలితి పడ్డాయి. ఇకనైనా అవి వాస్తవాన్ని విస్మరించే తత్వాన్ని మార్చుకొనకపోతే మరింత నవ్వులపాలవుతాయి.

ముజిబ్ నాయకత్వంలో బంగ్లాదేశ్ సామ్యవాద ప్రగతిని సాధించాలని, భారత దేశంతో చిరకాలం స్నేహసంబంధాలను కలిగివుండాలని ఆశిస్తాము!

——

జనవాణి

స్వాతంత్ర యోధుల ఫోటోలు పంపండి

నెల్లూరు సువేరుకేటలో ఆంధ్రరాష్ట్ర అదిమజాతి సేవక సంఘం క్రొత్తగా నిర్మించిన భవనంలో 400 మంది నెల్లూరుజిల్లా స్వాతంత్ర్య యోధుల ఫోటోలు పెట్టవలసి వచ్చింది. ఇప్పటికి 70 ఫోటోలు వచ్చాయి. మిగతావికూడా త్వరలో చేరిస్తే అసక్తి కార్యం పూర్తిఅవుతుంది. ఇంకా కొన్నాళ్ళకు 'గాంధీ అంటే ఎవరు?' అనే పెడసరపు కాలం రాకముందే మన యోధులను స్మరించుకోవడం అవసరంకదా!

నెల్లూరు —వెన్నెలకంటి రాఘవయ్య

ఎరువుల ధరల్లో తేడాలు

ఎరువుల ధరలు ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి సంబంధం లేకుండా [illegible] రూ 28-28 ధర

పింగళి

తెలుగు దేశంలో సాహిత్యముత్సాలు వెదజల్లిన మరొక కవి పండితుడు రాలిపోయాడు. కాందరవందరం, తొలకరి దీక్ష రించిన శ్రీ పింగళి లక్ష్మీకాంతం 80 వీర్ణ నిండు జీవితాన్ని గడపి కన్నుమూశారు. అయన సాహిత్యశిల్ప సమీక్ష, కుమార వ్యాకరణం, మధురవంచిత రంజనంలాంటి గ్రంథాలు తెలుగు వాఙ్మయ పరిశీలనలో మైలురాళ్లు. ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో వ్యాఖ్యానాచార్యుడుగా అయన యిందరో శిష్యులను సృష్టించాడు. పింగళి శైలి లోటు తెలుగు సాహిత్య రంగంలో యిప్పట్లో పూరించలేనిదిగా కల్పిపోతుంది.

నెల్లూర్లో కన్నా సూర్తూరుపేటలో 3, 4 రూ॥లు హెచ్చుగావుంది. ఇది పెద్దశేఠ్‌కాళ్ల పోవచ్చుగాని, అసలు శేఠ్‌లంటూ వీర్ణ డ్డమే అనుచితం. సింద్రేనబ్బేలు వరి అన్యాయం; పెద్దకట్ట నెల్లూర్లో రు 76 లకు తెచ్చాము. అదేకట్ట సూర్తూరుపేటలో రూ 105 లట. ఈ శేఠ్‌లను అరికట్టేవారు, అడ్డుపెట్టేవారు వున్నట్టులేరు. మన ఘనత వహించిన సి. ఐ. డి శాఖ పిటీ కట్టంకు కొనక పోవడం విచారకరం.

వరకవిపూడి —ఇ. సి. జి. రెడ్డి

సర్వెన్ కమీషన్ అబందర

గుమాస్తాలు, ప్రైవేస్టులను రిక్రూట్‌చేయడానికి అం. ప్ర. పబ్లిక్ సర్వెన్ కమీషన్ 1967 లో గ్రూపు 4 సర్వెన్ పరీక్షలు పెట్టింది. నేను గుమాస్తా వుద్యోగానికోసం పరీక్ష వ్రాశాను. పెర్చయిన ప్రైవేస్టులకు అపాయింట్‌మెంట్లలో వుద్యోగాలివ్వటం, కానివారికి కానట్టుగా కార్డు పంపడం జరిగింది. గుమాస్తా అభ్యర్థులకుమాత్రం సెలక్టయినవారికి, కానివారికి సర్వెన్ కమీషన్ నుండి యే సమాధానమూరాలేదు. విచారిస్తే, గుమాస్తా అభ్యర్థుల సెలెక్టెడ్‌లిస్టు రద్దు చేయలేదనీ; 1969 ఏప్రిల్ నుండి గ్రూపు 4 సర్వీసులు సర్వెన్ కమీషన్ అజమాయిషీనుండి తొలగింది, జిల్లా కలెక్టర్లకు అధికారాలు యిచ్చారని తెలిసింది. అప్పట్నించీ ఆ పెండింగులిస్టు యెప్పుడు వస్తుందా అని యెదురుచూశాను. మళ్ళీ విచారిస్తే, ఆ లిస్టుకు సంబంధించి కోర్టులో రిట్ వేశారని; మళ్ళీ వాన్‌మళ్ళీ తీర్పు వచ్చిన తర్వాతగాని వచ్చేలించరని తెలిసింది.

ఇకనైనా అనవసరజాప్యం జరుగకుండా 1967 లో పెర్చయిన గుమాస్తా అభ్యర్థుల లిస్టు ప్రకారం వుద్యోగ వసతి కల్పించాలని కోరుతున్నాను.

ఆత్మకూరు —ఒక సెలక్టెడ్ అభ్యర్థి.

సర్పంచ్‌ల మహాసభ

ఆ మధ్య జిల్లా పంచాయితి చేంబరు అధ్యక్షుడి నుండి ఒక ఆహ్వానం వచ్చింది. పంచాయితి సర్పంచ్‌ల మహాసభ జరుగతోందని, అందులో సర్పంచ్‌లు తమ సమస్యలను చర్చించుకో వచ్చునని తెలియజేశారు. మా యిబ్బందులు ప్రకటించుకోడానికి సదవకాశం లభిస్తుందిగదా అని సంతోషించాము. ఇంతలో బ్రహ్మానందరెడ్డి గారుదిగిపోయారుగనుక మహాసభవాయిదా పడిందని మళ్ళీమొన్నడు జరిపేది తెలియజేస్తామని అన్నారు. ఇంతదాక ఆ ప్రస్తావనే లేదు. అనేక సమస్యలతో సతమతమవుతున్న సర్పంచ్‌లు పెద్దల సమక్షంలో తమ యిక్కట్లను తెలియజేసుకోడానికి ఒక సభ త్వరలో యేర్పరచడం అవసరం. కనీసం జిల్లా పెద్దలతోనైనా సభ జరుపుతారని, సర్పంచ్‌లకు అవకాశం కల్గిస్తారని ఆశిస్తున్నాను.

అంబాపురం —టి. వెంకురెడ్డి,
పంచాయితి సర్పంచ్.

నాలుగురాష్ట్రాలలో వైపరీత్యాలు

విట్టిమధ్యాహ్నమప్పుడు చిమ్మచీకటంటే ఇదే!

పేరు గొప్ప వూరు దిబ్బ! అంచుకు ఈ గతికి దిగజారింది మన దేశంలో నడవడి. కాదంటారా? అంక మోరమైన యిద్ధంలో అద్భుతమైన సమైక్య భావంతో నడిచి. అబ్బా వల్లాగానే, మన మేమనలో మంటలు పెట్టుకొంటున్నాము.

అయుద్ధ క్వా చల్లారిందో లేదో, మన దేశం నాలుగు రాష్ట్రాల్లో వైపరీత్యం జరిగింది.

చె వూరులో జరిగిన ఘటన అందులో ఒకటి. తమిళనాడును పాలించే పార్టీ కార్యాలయాలలో తన లేబర్ యూనియన్లను నెలకొల్పింది. లోగా ఇది కాంగ్రెస్ పాలనలో జరిగిన పనే. ఐతే దాని పాలనలో ఇతర పార్టీలు యూనియన్లు నెలకొల్పుకోడానికి పెద్ద ఆటంకాలుండేవికావు. కాని ఈ విద్య అందరికీ కాంగ్రెస్ పార్టీ నేర్పినదే, అందులో సంశయంలేదు. అనలు ఒకే యూనియన్ వుండవలెను-అందులో పార్టీలు తమ బలాబలాలను పరిశీలించుకోవచ్చును. దివరకివ్వడమే జరిగింది - ఒక కార్యాలయంలో. సింప్సన్‌గ్రూప్ మోటార్ కార్మికులు యజమాని శత్రువైనం. పాలించే పార్టీ అనుగహించే యూనియన్ నాయకుడు గోపాల్. ఇద్దరికీ ఒక అగ్రిమెంట్ జరిగింది. ఏ అగ్రిమెంటూ కార్మికులందరికీ తృప్తికరంగా వుండదు గనక, దీనిలోని అసంతృప్తికరమైన అంశాలను అందగా నైకొని కమ్యూనిస్ట్, కాంగ్రెస్, మార్క్సిస్ట్ పార్టీల కార్మిక సంస్థలన్నీ కలిసి ఆ అగ్రిమెంటును ఖండించి, గోపాల్ మహాశయుణ్ణి పీకా న్నుంది తొలగించి, కార్మికులందరికీ ఇష్టమైన అగ్రిమెంటును కొత్త అధ్యక్షుని ద్వారా చేయించవలెనని పట్టుబట్టినది.

వారం వారం

ఈ లోగా, అగ్రిమెంటును నిరసిస్తూ పనిలోకి రాని కార్మికులపై డిస్మిసల్, సస్పెన్షన్ ఉత్తరువులు, వారి ఊరేగింపు లపై లాఠీ ప్రయోగాలు జరిగినవి అంతలో కేంద్ర మంత్రులు కాంగ్రెస్ వాదులుగా ఇందులో కల్పించుకున్నారు.

అది తప్పని వ్యాకటించి, తమిళనాడు వ్యవహారం దేశగ్రహణ చట్టాన్ని సమ్మెదారులపై విసిరింది. కేంద్ర వ్యవహారాలకి సమ్మెదారులను బలపరచే కార్మిక సంస్థను నిషేధిస్తూ చేసినది.

శ్రీశైలాన్ని, తమిళనాడు కార్మికమంత్రి నటరాజన్‌ఖాయిని ధిల్లికి పిలిపించారు. ఈ పాటికి అక్కడ ఏదో ఒక సమాధానం కుదిరి వుంటుంది.

ఐతే, మున్ముందు, కేంద్ర-రాష్ట్ర సమస్యగా దీనిని కరుణామయుడైన కరుణానిధి

—కొరవ 10 వ పేజీలో

చైనా, అమెరికాలను దారికి తేలేకపోతే...

చైనాలో, అమెరికాలో మార్పు వస్తుందా? వస్తుందని సమాధానమిస్తే అరంచిస్తాము. ఈ రెండు తత్వాలు ఒక దానికొకటి చుక్కెదురు. విటి మధ్యన వుండే వైషమ్యాలింకా పోలేదు. చైనా మెల్లిగా ఇంకా నిష్ఠూరగమ్మకూనేవున్నది. దానిని గమనించినట్లుగా అమెరికా పంచరిష్టున్నది. ఈ రెండిలో ఏ రాజ్యానికి లాభం కలిగినా, ప్రపంచశాంతికి ప్రయోజనం శూన్యం.

మనం పంచశీలను అవరిందాము; అంతకుముందరనే మావోచైనా రాజ్యాన్ని (అసలు చైనా రాజ్యాన్ని) మనమే మొదట గుర్తించాం. విశాలమైన వరవడిని ఒప్పుకున్నాము. ప్రపంచసంస్థలోకి అది రావలెనని పట్టుదలతో పనిచేసినాము. ఇవన్నీ మానం అందుకై మనకేమి లభించిందో అందరికీ తెలిసిన విషయమే.

మనకు ఆహారమిచ్చి మనపక్కలో బల్లెమునకు పదునుపెట్టిన అమెరికా చర్య ఫలితంగా రెండుసార్లు మనం విపరీతంగా త్యాగాలు చేయవలసి వచ్చింది. భారతీయుల నిండుప్రాణాలను ఎన్నింటినో అమెరికా విధానం బలిగొన్నది. అమెరికా ప్రజాస్వామికం, మనం అసియాలో పెద్ద ప్రజాస్వామికం. అదర్శం సమానమైనవని ప్రకటించారు. పరిణామక్రమం విన్నం

మన పట్ల చైనా - అమెరికాలు ఈ విధంగా వర్తించడానికి కారకులెవరు? చైనా ప్రజలా, అమెరికా ప్రజలా? చైనా ప్రజలా, అమెరికా ప్రజలా? చైతన్యంగల ఎర్రజెండాపార్టీ ప్రజలను వదిలిస్తూ ప్రజ




త్వాన్ని చైనాలో వదిలిపెట్టున్నది. అందువలన అపార్టీ గుడ్డి చైపోయిందని అనవలెనా? అమెరికాలో ప్రజలు, పత్రికలు వద్దన్నవాళ్ళే ప్రభువులు వర్ధిల్లే ప్రజాస్వామికం విర్రవీగున్నది. ఆ రాజ్యం పాలకులైనవారికి బదిరత్వం ప్రాప్తిస్తుందని అనవలెనా?

ఈ రెండు రాజ్యాలు మనకు చేసివచ్చే బాంగ్లాదేశ్ ఉద్యమానికి ద్రోహం చేసినవి. వ్యతిరేకాస్వామిక అమెరికా పాలకులు అత్యద్భుతమైన ప్రజాస్వామిక ఎన్నికలద్వారా

—కొరవ 8 పేజీలో

మా ఖాతాదారులకు, అభిమానులకు మా సంక్రాంతి శుభాకాంక్షలు



కళాయి, యినుము పైపులు —
కోరిన సైజులు మా వద్ద సరసమైన ధరలకు లభించును.
డీలర్లకు ప్రత్యేకమైన ధరలకు యివ్వబడును.
వలయువారు ఈ దిగువ అడ్రస్సులలో
సంప్రదించండి.

హోల్‌సేల్ & రిటైల్ డీలర్స్.

సదరన్ ట్యూబ్ మార్కెటింగ్ కంపెని

H. O. : 5/79 నెంబుదాస్ వీధి. మదరాసు-1.

ఫోన్ : 28366 CABLE: PIPELINE

బ్రాంచి: W 15/8 నుబేదారుపేట రోడ్డు. నెల్లూరు-1.

19-1-72 తేది చిత్తూరులోకూడా మా బ్రాంచి ప్రారంభించబడుతున్నది.

పప్పుపైర్లు—

బ్యాక్టీరియల్ కల్చర్ చొప్పిస్తే అత్యధిక దిగుబడులొస్తాయి!

ఎకరాకు మూడు రూపాయలు అదనంగా ఖర్చుపెట్టి పప్పుపైర్ల నుండి రెట్టింపు దిగుబడి పొందవచ్చునంటే నమ్మడం కష్టమేగాని అది నిజ ; అది సాధ్యం.

అన్ని పైర్లకు నత్రజని కావాలి. వాతావరణంలోవున్న నత్రజనిని రైజోబియం తప్ప ఇతర మొక్కలు వాడుకొనలేవు. పప్పుదినుసులు, చేరుశెనగవంటి మొక్కలవేళ్ళ కణుపులలో సూక్ష్మజీవులు వాతావరణంనుండి నత్రజనిని సంగ్రహించి మట్టిలో చేర్చుతాయి. ఇట్లా చేర్చడానికి మట్టిలోని "రైజోబియం" అన్న సూక్ష్మజీవి తోడ్పడుతుంది. దాని ఈ రైజోబియం వలన కావలసినంత లాభం చేకూరడంలేదు. ఈ రైజోబియం నుండి అత్యధికలాభం పొందాలంటే ఈ పప్పుపైర్ల విత్తనాలలోకి "బాక్టీరియల్ కల్చర్"ను చొప్పించాలి; విత్తనాలలోకి ఈ కల్చర్‌ను "ఇనాక్యులేట్" చేయాలి. ఇట్లా ఇనాక్యులేట్ చేయడానికి ఎకరాలో చల్లే విత్తనాలకు మూడంటే మూడే రూపాయలు ఖర్చవుతాయి. ఇందువలన దిగుబడులు రెండింతలదాక పెరుగుతాయి. నగుటున 50 శాతందాకా అదికదిగుబడి లభిస్తుంది.

రైజోబియం కల్చర్ చొప్పించిన విత్తనాలకు సున్నం (కేల్షియం కార్బనేట్) పూస్తే, మట్టిలో అమ్లత్వంగాని (పిహెచ్ 8.0 దాక) క్షారత్వంగానివుంటే వాటి చెడు ఫలితాలు పటంను కాదించవు.

కొత్తదిల్లీలోని "ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్"వారి "డివిషన్ ఆఫ్ మైక్రోబియాలజీ" రైతుల తరఫున ఈ రైజోబియం ఇనాక్యులంట్‌ను సరఫరా చేస్తుంది. ఈ ఇనాక్యులంట్‌ను "పీట్ బేస్డ్ కల్చర్"లో సరఫరా చేస్తారు. మట్టిలో నిల్వవున్న కల్చర్ కన్న పీట్ (దివికిన వదార్థంవున్న ద్రవపు) కల్చర్ మేలైనది. పీట్ బేస్డ్ కల్చర్‌లో పోషక పదార్థాలనూ,



తేమనూ మూడు నెలలదాక అందిస్తుంది. ఇందువలన సూక్ష్మజీవులు బాగా అభివృద్ధి చెందుతాయి; వేళ్ళ మీద అతోధికంగా కణుపులేర్పడడానికి దోహదం చేస్తాయి. ఈ కల్చర్‌లను చల్లినదోట్ల నిల్వవుండాలి.

విత్తనాలలోకి బ్యాక్టీరియల్ కల్చర్ చొప్పించడం

★ 400 గ్రాముల బంక (గమ్)ను, 100 గ్రాముల పంచదార (బెల్లం)ను ఒక లీటర్ వెచ్చటినీటిలో కరిగించాలి. ద్రావణాన్ని చల్లారనివ్వాలి. ఇప్పుడు 40% బంక, 10% పంచదారవున్న ద్రావణం తయారయింది.

★ 200 గ్రాముల (ఒకపొట్లం) బాక్టీరియల్ కల్చర్‌ని పై ద్రావణంలో కలపాలి. బాగా కలిసుబెట్టాలి. ఇప్పుడీ ద్రావణాన్ని "స్లరీ" అంటారు.

★ ఈ 'స్లరీ' (ద్రావణం)లో ఎకరా మేర చల్లవలసిన విత్తనాలను కలపండి. కాని ఈ మోతాదు విత్తనాల పరిమాణాన్ని బట్టి మారుతుంది. (ఉ) లూసర్న్‌వంటివాటి దిన్న విత్తనాలకు 25 కిలోలకు 2-3 లీటర్ల స్లరీ.(ఇ) సోయాబీన్, బఠానీవంటి విత్తనాలకు 25 కిలోలకు 1 లీటర్ స్లరీ-వాడాలి.

విత్తనాలన్నిటికీ ద్రావణంపూత వుండేలాగున ద్రావణంలో విత్తనాలను కలియబెట్టాలి.

★ (చదరపు అంగళానికి 300 బెల్లపు లున్న) బకెట తో మెత్తగా పొడిచేసిన (కేల్షియం కార్బనేట్) సున్నాన్ని జల్లించండి సున్నం అంతటిని ఒక్కసారిగా జల్లించాలి. పై ద్రావణంలోకి సున్నపు పొడినిపోసినాగా, ప్రతి విత్తనమూ తెల్లగా కన్పడేలా కలియబెట్టాలి. 10 కిలోల విత్తనాలకు – దిన్నవిత్తనాలయితే 10 కిలోలు, మధ్య పరిమాణంవి అయితే 6 కిలోలు, పెద్దవయితే 2.5 కిలోలు సున్నపుపొడిని వాడాలి.

—కొరవ 10 వ పేజీలో



బ్యాక్టీరియల్ కల్చర్ వుపయోగించనిమొక్క, వుపయోగించిన మొక్క– ఇది పైవున్న మొక్క కల్చర్ వుపయోగించింది; దీనిచేత్తు ఆరోగ్యంగా, ఎక్కువ కణుపులతో వున్నాయి ఈకల్చర్ ఇనాక్యులేట్ చేయబడిన మొక్క పీవుగా కూడావస్తుంది (కుడిపైవుమొక్క).

పొగాకు పైరుకు

కొన్నిమందులనే వాడాలి!

వర్జీనియా పొగాకు పైరును చీడలనుండి రక్షించడానికి కొన్ని రకాల మందులనే వాడాలని, మరి కొన్నిటిని వాడరాదని నిపుణులు తెలుపుతున్నారు.

ఎండోసల్ఫాన్ (థయోడాన్)-35శాతం ఇ. సి.; కార్బరిల్ (సెవిన్)-50 శాతం, తడవదగిన పొడి; డెమెటాన్ - ఎస్, మెథిల్ (మెటసిస్టాక్స్)-25 శాతం ఇ. సి.; థిమెటాన్ (ఎకటిన్)-25% ఇసి.; డిమిథియోట్ (రోగోర్-40) రక్షియూ/ది 30% ఇ. సి.; సేఫాస్, పొంగాబయోకేర్ – ఈ మందులను మాత్రమే వాడవచ్చును. వీటిని వాడితే పొగాకు మీద మందు స్వల్పాతి స్వల్పంగా మాత్రమే నిలస్తుంది; కనుక దీనిని కొనుగోలుచేసే విదేశీ వ్యాపారులకు ఎట్టి అభ్యంతరమూ వుండదు.

ఎండ్రిన్, బిహెచ్‌సి, లిండేన్, మెథాక్లిన్, బోర్డిన్, ఆల్డ్రిన్, డయోడిన్, డిడిటి, ఆర్గానో మెర్క్యురియల్ కాంపౌండ్ మందులను వాడరాదు ఈ మందులు పొడుగా ఆకుల మీద గలిగి పోతాయి గనుక విదేశీ వ్యాపారులు ఇట్టి పొగాకును కొనరు.

కనుక సిఫారసు చేయబడిన మందులను, తగు మోతాదులో ద్రవరూపంలో వాడండి. (పొడిగా వాడరాదు) వివరిసారిగా మందు చల్లిన వారం తర్వాతనే పొగాకును కోయండి.

(ఎస్. ఐ. యు)

——

రైతుల పండుగ సంక్రాంతికి

కృష్ణా ఫెర్టిలైజర్స్, కోవూరు

వారు తమకు ఎరువులు సరఫరాచేయు ప్రధానకంపెనీలకు, తమ ఖాతాదారులైన రైతాంగానికి హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేయుచున్నారు.

త్వరలో

కొడవలూరు రాజుపాళెమునందు తమ బ్రాంచి

ప్రారంభించబడునని తెలియజేయుటకు సంతోషించుచున్నారు.

ఫోన్: ఆఫీసు: 81, ఇల్లు: 63.

కోవూరు కొళాయిల స్కీము



5 తేదీ జరిగిన కోవూరు కొళాయిల స్కీము శంకుస్థాపన ఫలకంముందు— ఎడమవైపు: శాసనసభ్యుడు వేమారెడ్డి వెంకురెడ్డి, మంత్రి చెంచురామానాయుడు; కుడివైపు: కోవూరు సమితి ప్రెసిడెంటు కాటంరెడ్డి వెంకట్రామరెడ్డి, జి. వ. చేర్మెన్ గోపాలకృష్ణారెడ్డి, శంకుస్థాపన చేసిన పంచాయతీరాజ్ మంత్రి తోట రామస్వామి.

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ జనవరి కార్యక్రమం:-

13 తేదీ నెల్లూరు; 17 గూడూరు సబ్ కలెక్టరాఫీసులో అధిక దిగుబడినిచ్చే వరి రకాల వ్యాప్తిగూర్చి అధికార్లతో చర్చ; 18 తేదీ కావలిలో అదేచర్చ; 19 తేదీ నెల్లూరులోకూడా అదే సమాలోచన.

వింజమూరు టీచర్లకు ఇంకా దిక్కులేదు!

జి. వ. చే వివిధ సమితులకు పంపబడిన 36 మంది టీచర్లలో, వింజమూరు సమితికి కేటాయించిన 7 మంది యింకా దిక్కుదివాణం లేకుండా బికార్లవలె తిరుగుతున్నట్లు మాకువచ్చిన ఒకటాబువల్ల తెలుస్తున్నది. రెండు నెలలు దాటిపోయింది; జీతాలులేవు, బత్తెలులేవు; ఆ టీచర్లు, వారి భార్యాపిల్లలు లబోదిబోమని అల్లాడుతున్నారు. ఒకవైపు కడుపు కాలుతుంటే, ఇంకోవైపు వరువు పీకుతున్నట్లుంది; బేకార్లుగా తిరుగుతుండే ఈ టీచర్లను ఎవరైనా అడిగితే, రిట్రెంచ్ అయ్యామని జవాబు చెప్తున్నారట. పాపం! జీతాలు లేకుండా తాము తమ కుటుంబాలు ఎంతకాలం జీవించివుండగలం అని ఆ నిస్సహాయులు ఏడుస్తున్నారు.

జి. వ. కు కనికరం రాదా? వింజమూరు సమితి దయదలచదా? ఏమి ఘోరం, ఎంత ఘోరం!!

పల్లెలు

ఇందుకూరుపేట శిక్షణ

రబీ అదనులో అధిక దిగుబడి నిచ్చే వరి రకాలను ప్రవేశపెట్టే సందర్భంలో ఇందుకూరుపేట సమితి కార్యాలయంలో ఏర్పాటైన గ్రామ సేవకుల శిక్షణ శిబిరాన్ని సమితి ఉపాధ్యక్షుడు శ్రీ గునుపాటి సుబ్బారామరెడ్డి 4 తేదీ ప్రారంభోత్సవం జరిపారు. జిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ టి. నారాయణరావు మూడువేల ఎకరాలలో అధికోత్పత్తి కార్యక్రమాన్ని అమలు జరుపబోతున్నామనిచెప్తూ, అందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి, సస్యరక్షణాధికారి శ్రీ పి. శ్రీనివాసరావు, శ్రీ ఎస్. ఎం. జిలా. గారలు కూడా ప్రసంగించారు బి. డి. ఓ. శ్రీ నరసింహారావు వందన సమర్పణం చేశారు.

గ్రామసేవకుల శిక్షణ శిబిరం అంటే మాకు నవ్వొస్తున్నది. అదొక దండగమారి వ్యవహారమని మా అభిప్రాయం. నెల్లూరులో వుండే వ్యవసాయ శాఖాధికార్లు రైతులకు ఎదేవదే కనబడుతుంటారుకాని, గ్రామాలలోవుండే గ్రామసేవకులని పేరుపెట్టుకున్నవాళ్లు అంతువుండరు; వాళ్లు ఎటువంటివాళ్లో చూద్దామన్నా కనపడరు! ఏ పూళ్ళో ఏ కొత్తరకం సాగవుతుండేది మాబోటివాళ్ళకైనా తెలుస్తుంటుందికాని, ఈ సేవకులకు తెలియదు; తెలుసుకోరు. ఈ గ్రామసేవకులనేవాళ్లకు ప్రజలెవ్వరో తెలియదు; అందువల్లనే వారికి వుద్యోగాలు; అంతకంటే ఆ వుద్యోగాలవల్ల ప్రయోజనం లేదు. అటువంటివారికి ఇటువంటి శిక్షణలెందుకు? కాలం వృథా!

గండిపాళం సభ

జనవరి ఒకటోతేది న్యూ ఇయర్ వ్యామోహం పట్టణాలనుండి పల్లెలకుకూడా వ్యాపించినట్లుంది! ఉదయగిరి తాలూకా గండిపాళెం గ్రామస్తులు నూతన వత్సర దినోత్సవాన్ని జరిపారట. డాక్టర్ ఆర్. టి. శర్మగారు అధ్యక్షత వహించారట.

—కొరవ 11 పేజీలో

మాటకచేరి

** గోపి **

★ సైనిక్‌స్కూలు ప్రవేశపరీక్షల్లో ఏడుకేంద్రాలకు ఫస్టువచ్చిన నెల్లూరు అబ్బాయి ★★ ముక్కోటికి రంగణ్ణిసేవించబోతే చేతులు కందగడ్డలయ్యాయి!

రాగతోట జంక్షను సోమంది సోమయాజులు గారబ్బాయి వెంకటరమణమూర్తి కరుకొండ సైనిక్ స్కూలు ప్రవేశ పరీక్షల్లో అన్ని సెంటర్లకూ ప్రథముడుగా వచ్చాడు. హ్యాట్సాఫ్ టు దట్ బాయ్! పదేళ్ళ వయస్సు పిల్లకాయలకు పెట్టే ఈ పరీక్షల్లో పాసు కావడమే గగనం! నాలుగే నాలుగు సబ్జక్టుల్లో పరీక్షలు పెడ్తారు; చాలా కఠినంగా వుంటాయి. 15 నిమిషాల్లో చిన్నచిన్న లెక్కలు వంద వేయాలట! ఏడు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారు. అంతా పకడ్బందీగా జరుగుతాయి. కాకాలు పట్టడం, మార్కులు వేయించుకోవడం, అమ్యామ్యాలతో పని జరుపుకోవడం, ఇన్‌ఫ్లూయెన్సులు, రెకమెండేషన్లు—యివన్నీ లాంతాసై! మెరిట్ వున్న పిల్లవాడు, పోటీలో నిలబడగలిగిన వాడు ఎన్నికవుతాడు. లక్షలు కుమ్మరించినా సీటు రాదు; ప్రైమ్ మినిస్టరు బాబు యిచ్చినా సీటురాదు.

ప్రవేశ పరీక్షల్లో సెలక్టయితే సైనిక్ స్కూల్లో 5 తరగతిలో చేర్చుకుంటారు. ఏడేళ్ళు ఆ స్కూలు చదువు. ఆ తర్వాత పి. యు. సి తో సమానమైన హెచ్. ఎస్. సి పరీక్షకు కూడావచ్చు. అభిరుచివుంటే నేషనల్ డిఫెన్సు అకాడమీకి వెళ్ళవచ్చు.

సెలక్టయితే చాలు; ఇక ఆ అబ్బాయిది ఉజ్జ్వలమైన భవిష్యత్తే! వాడి చదువు సంధ్యలను గూర్చి తల్లిదండ్రులకు ఏ చీకు చింతా వుండ అక్కేరు. సైదదువుల్లో మెరికలవి పిస్తారు! క్రమశిక్షణనేది సైనిక్ స్కూల్లోనే చూడాలి. ఉత్తచదువేకాదు; ఆటలు పాటలు, గుర్రపుస్వారి, కారు డ్రైవింగు, యాత్ర-



వెంకటరమణమూర్తి

లనీ యివి అనియేమి; అన్నీ నేర్పుతారు; సమగ్రంగా తీర్చిదిద్దుతారు.

సాధారణంగా మనకు చిన్నపిల్లల చదువుల మీద నిరాసక్తత ఎక్కువ. ఏదో బళ్లో వేశామంటే వేశాం, చదివిస్తున్నామంటే చదివిస్తున్నాం! ఆ చదువు ఏ మాత్రం వారికి వంటబడ్తూంది; ఎంత గట్టి పునాదిని వేస్తూంది మనం పట్టించుకోము. అంతా పూర్తయి, కాలేజి మెట్లు ఎక్కేప్ప

—కొరవ 8 పేజీలో

WISHING YOU A HAPPY PONGAL!

PHONE: 639

PEPCIN & Co,

(AGRICULTURAL, MECHANICAL & AUTOMOBILE ENGINEERS)

(BY SPECIAL APPOINTMENT TO S. I. A. C.)

10/306(B) Rly. FEEDERS ROAD - NELLORE.

SERVICING & REPAIRING OF CARS OF ALL TYPES

The Only Authorised *HM* Service Station In Nellore

SUPERVISION BY QUALIFIED ENGINEERS-

YOUR SATISFACTION-OUR MOTTO!

కడప డి॥ ము॥ కోర్టులో

E. P. 53 of 71

O. S. 148 of 67

[illegible] —పిటిషనరు.

బండి బసిరెడ్డి —రెస్పాండెంటు.

—వీరం నోటీసు—

ఈ దిగువ షెడ్యూలు దాఖలా కె. డి. తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 17-1-72 తేదిన పగలు 10 గంటలనుండి వేలం చేయబడును. కావలసినవారు వచ్చి నవాలు చేసుకొనవచ్చును.

—షెడ్యూలు—

కడప డి॥ రాయచోటి సబ్ డి॥ గుండ్ల బెర్వుగామంలోని రెస్పాండెంటు తాలూకు భూములకు సంబంధించిన వివరం:- (1). సర్కారు-తరి- డి. నె. 519 యు 0-24 (హే.0097) కరం రు 1-86. పూర్తిక్రయం రు. 240-00. (2) సర్కారు-తరి- డి.నె 518 యు 0.51 సెంట్లు (హే 0-206) పైకి యు 0,26 సెంట్లు(హే.0.105)చెక్కుబంది. (తూ). 521 నెంబరు బావి; 519 నెంబరు యర్ర సిద్దారెడ్డిగారి నాగిరెడ్డిభూమి. (ప) 522/2 నెంబరులోని యర్రసిద్దారెడ్డిభూమి. (ఉ). ఈ నెంబరులోని బాలంరెడ్డి మల్లమ్మ వగైరాల భూమి. (ద). వంకపారంబోకు. క్రయం రూ. 260-00. (3). సర్కారు కుష్కి డి. నె. 467 యు 5-30సెంట్లు పైకి యు 2-60 సెంట్లు (హే. 1-052) తరం రు. 2-60 (తూ):- 468 నెంబరు బత్తని పాపులమ్మభూమి. (ఉ):- నూలివీడుపొలి మేర (ద):- 469నెంబరు గుట్ట. (ప):-ఇదే నెంబరులోని బాలిరెడ్డి బయమ్మ వగైరాల చేను. క్రయం. రు.700-00 (4)సర్కారు తరి డి. నె. 517 యు 1-50 సెంట్లు, పైకి యు 0.27 సెంట్లు తరం రు 2-10ల(హే. 0-109) (తూ):-ఇదే నెంబరులోని దిన్నప రెడ్డిగారి భూమి (ద):- వంకపారంబోకు. (ప):- 518 నెంబరులోని యర్రసిద్దారెడ్డి గారిభూమి (ఉ):-ఇదేనెంబరులోని బాలం రెడ్డి మల్లమ్మభూమి. క్రయం రు. 80-00 (5). సర్కారు-తరి-డి.నె. 577 యు 0-37 సెంట్లు, పైకి 0-18 సెంట్లు (హే 0.073) తరం రు. 1-91. (తూ):-ఇదేనెంబరులోని దిన్నపరెడ్డి బసిరెడ్డి వగైరాలభూమి. (ప): షేక్. సాయపీరు వైరాగాలభూమి. (ఉ): షేక్ సాయపీరు వగైరాలభూమి. (ద):- గుట్ట. క్రయం రు. 50-00.

—పి. తిరుపాలు శెట్టి.
పిటిషనరు అడ్వకేటు.

నెల్లూరు సబ్‌కోర్టులో

E.P. 130 of 69. S.C. 330 of 67

గడివర్తి దినరంగయ్యనాయుడు —వాది

1. పటాబా వహాబ్‌బాబా వగైరాలు

4.ప్రతివాది ఇబ్రహింబాబా.—ప్రతివాదు.

ఈ నెంబరు డిక్రికాకి 4 ప్రతివాది తాలూకు షెడ్యూలు స్థిరాస్తిని 24-1-72 తేదిన ఈ కోర్టులో యాలము జరుపబడును.

అస్తిషెడ్యూలు: నెల్లూరు డిస్ట్రిక్టు ఠి. యిలాకా అత్మకూరు సబ్‌రిజిస్టరులోచేరిన అత్మకూరు తాలూకా కరటంపాడు గ్రామములో స్థిరాస్తిపద్దులు: [తూ-ద] పిది, [ప] దినమస్తాబాసాహెబ్ యిల్లు [ఉ] హైదరంతుమియ్యా యిల్లు. యీ పద్దులలోని 11 అంకణములలో కట్టియుండే 3 అంకణముల పూరియిండ్లు రెండున్నూ ఖాళీ స్థలమున్న ఇందులో 4వ ప్రతివాది యగు పటాబా ఇబ్రహింబాతాకు సంక్రమించిన హక్కు అనుభవంగల 7/36 భాగం అనగా 2అంకణములు లేక 13-378 చ. మీ. ది వో. కిమ్మతు రూ 80-00 లు. కోర్టువారికిమ్మత్తు (యు. పి.) రూ 150-00 లు.

షరతు:- యీ వేలంలో వాది పాటపెట్టుటకు పర్మిషన్ వున్నది.

—పి. వి. రమణారెడ్డి
వాది తరపు అడ్వకేటు.

నెల్లూరు వలుచట్ల విమర్శకుడు

కావలి అవిశ్వాసం నెగ్గింది

మున్సిపల్ చైర్మన్ శ్రీ తోట రామమూర్తి ఓటమితో సమాప్తమైంది మొత్తం 19 మంది కౌన్సిలర్లలో 13 మంది రామమూర్తి మీద ప్రకటించిన అవిశ్వాసం 11 తేది కావలి ఆర్. డి. ఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యేకగ్రీవంగా ఆమోదింపబడింది. రామమూర్తి, అనుచరులు రాజీనామాలు ఇవ్వకపోవడం వల్ల తీర్మానాన్ని ప్రతిపాదించిన వారిలో ముఖ్యుడైన కె పి. వెంకయ్య చైర్మన్ పదవికి ప్రొవిజనల్ చైర్మన్‌గా ఎన్నికయ్యాడు. ఇంకొక ప్రతిపాదకుడు కె. రామకోటారెడ్డి మీటింగుకు రావడం అలస్యమైనందట, ముహూర్తానికి అందుకోలేక పోయాడు. అవిశ్వాసం పార్టీవాడైన యల్లం వల్లి సుబ్బమ్మ చైర్మన్ క్యాంపులో రెండు నెలలు బలవంతపు విడిదిచేసి, మూడు రోజుల క్రికమే విడుదలై, చైర్మనుకు వ్యతిరేకంగా ఓటుచేశాడు. ఈ తతంగమంతా 15 నిమిషాల్లో ముగిసింది. కావలి మున్సిపాలిటీ ప్రథమ చైర్మను, ప్రథమ పౌరుడు అయిన రామమూర్తి మీద ప్రకటించబడిన యుద్ధం గనుక వేడుక చూడ్డానికి జనం గుంపులుగా ఆఫీసు చుట్టూ చేరారు.

కొత్త చైర్మన్ ఎన్నిక 20 తేది వుండవచ్చునట.

తలకొక రూపాయి

దేశరక్షణనిధికి మన జిల్లాలో తలకొక రూపాయి లెక్కన 35 లక్షలు వసూలు చేయాలని, అందులో 17 లక్షలు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ప్రభుత్వానికి సమర్పించాలని 11 తేది జి ప. సర్వసభ్య సమావేశం తీర్మానించింది తప్పక చేయదగినవని; గట్టిగా ప్రయత్నిస్తే తలకు మించిదికాదుకూడా. ఆ సాయంకాలం సమావేశంలో మంత్రి శ్రీ చల్లా సుబ్బరాయుడు పాల్గొన్నారు. రక్షణనిధికి జి. వ. వుద్యోగులు ఒక్కరోజు వేతనం రు 1116 లు, కలెక్టరాఫీసు సిబ్బంది రు 1192 లు మంత్రిగారికిచ్చారు. జిల్లాకలెక్టరు, డి. ఆర్. ఓ ఒక్కొక్కరోజు వేతనాలు రు 172, రు 113లు మంత్రిగారికి యిచ్చారు.

నవ్యకళాభారతి

ఈ నెలంతా కళలగాలి హోరుగా వీస్తూంది. 1, 2 తేదుల్లో నవ్యకళాభారతి వార్షికోత్సవం; 9 నుండి 13 దాకా నెహ్రూ నాటక పోటీలు, సినిమా తారల దర్శనాలు. టౌన్‌హాల్లో తరుణాల సందడిగావుంది.

నవ్యకళాభారతి సంగీత, నృత్యాల్లో పోటీలు నిర్వహించింది. 2 తేది జిల్లా కలెక్టరు పి. ఎ శ్రీ కె. వెంకట శివయ్య అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవం జరిగింది. డి. ఆర్. ఓ శ్రీ బి. మునివెంకటప్ప ఎంట్రన్సును అవిష్కరించారు. సినీ నాట్యకారుడు శ్రీ వెంపటి సత్యంను డి. ఐ. జి శ్రీ ఆర్. కె. మునస్వామి సన్మానించారు. నిర్మాత శ్రీ పి. దిన్నప్పరెడ్డి పోటీల్లో గెల్చిన వారికి ప్రైజులిచ్చారు.

భారతీయ సంస్కృతిలో సంగీత, సాహిత్య, నృత్య, శిల్పకళలు వివిధంగా వికసితమైందివివరిస్తూ శ్రీ వెంకట శివయ్య- మన పద్యబంధాలు వరికిస్తే, ప్రాచీన కవుల బహు కళాభిజ్ఞత విశదమౌతుందని, ఉదాహరణకు త్యాగరాజస్వామి సంగీత, సాహిత్య, నాట్యాల్లో ఎనలేని ప్రావీణ్యం వుందిందని, అయన వసుచరిత్రను ఒక మయసభగా తీర్చిదిద్దారని అన్నారు.

సభానంతరం శ్రీ దిట్లగ కృష్ణమూర్తి రాసిన గేయనాటికలు 'చంద్ర-కలువ', 'భారతీయుడు' రసవత్తరంగా ప్రదర్శించబడ్డాయి.

రామరాజభూషణ జయంతి

వర్ధమాననగరం జరిపే జయంతుల పట్టీలో రామరాజభూషణకవి క్రొత్తగా చేరారు. మైకాకింగ్ శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుదాత 17తేది టౌన్‌హాల్లో ప్రథమ జయంతి జరుగుతుంది. సరస్వతీ పుత్ర శ్రీ పట్టాభిరామ నారాయణాదార్యులకు సన్మానం; విశిష్ట సంగీత కళాకారుల వైణికాదార్యుల వీణక వేణువులుంటాయి.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి 1-కి	850-00
జి. ఇ. వి. 24	,,	630-00
సజ్జలు (హైబ్రిడ్)	,,	850-00
రాగులు	,,	760-00
ఉలవలు (కొత్తవి)	తూ 1 కి	50-00
,, (విత్తనాలు)	,,	70-00
పిల్లిపెసలు	,,	36-00
పచ్చపెసలు	,,	80-00
మినుములు	,,	105-00
మిరపకాయలు	వణుగు	27-00

—

శివారెడ్డి పద్యాలు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్

ప్రెసిడెంటు వైసు ప్రెసిడెంటు సీనయ్య
అధ్యక్షుడు కోట, అనమోరి
పట్టి కార్యదర్శి, ప్రెసిడెంటు గునుపాటి
సైన మాబాషీరు సభ్యుడంట!

ఉక్కుపిడుగులంటి యువకుల్ని యోధుల్ని
నామినేటుజేసె స్వామి పీ. వి.
అంధ్ర ముఖ్యమంత్రి అమ్మను వేనోళ్ల
పొగుడుకొస్త కాన్క పద్యమిస్త!

వల్లు జబ్బుజేసి నెల్లూరు కాంగ్రేసు
మధ్యకాలమందు మంచమెక్కె
మందుమాకులిచ్చి మాన్పండి దొరలార!
పెద్దలార! తిరిగి వుద్ధరించి!

తావులేదు యింత తలదాచుకోనైన,
వీలులేదు యింత కాలమోవ
కమ్యూనిష్టుపార్టి ఖాళీర యింతట్లో
అడుగుబడుగు వర్గ దగ్గిపెడుగు!

నీటి కొళాయిలు

కొంత నీటి కబురు కోవూరువట్నంలో
మండుబెండలొస్తె వుండగాదు
ఉక్కుదావు నాల్క పీక్కొనిసస్తారు
బిందె మందినిళ్లు బేడ పావ!

కూడులేకపోతె కొన్నాళ్ళు జీవింది
యుండగలము మనము వుగ్గబట్టి
దేవదేవుడైన దింది పెట్టాల్సిందె
అడపదడప గుక్క దడపకుంటె!

కొదువదీర్చినాడు కోవూరు ఎమ్మెల్లె
వెంకురెడ్డి నీళ్ల బాంకులంట
సందుసందు, ప్రజలు సహకారమందిస్తె
కానులున్నవాళ్లు కనికరిస్తె!

కవికి పిలుపురాల కలుసుకోలాపాయి
మంత్రివరుల, వీదొ మందబయట
సందడంట కొద్ది సభమాత్రమేనంట
విందులంట, యింతె మందలంట!

ఒంగోలు టిక్కెట్ల ముచ్చట్లు

కాంగ్రెసు బుకింగాఫీసు రద్దీ ఎక్కువగావుంది!

చెందురామానాయుడు, దివివాళ్ళకర్ద బాటు యింకా అమితముని తేలినట్టులేదు. హైదరాబాద్ స్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయట. ఒక మంత్రి బొరవతిసి కుంటున్నాడనికూడా వింటున్నాము. కొండపి, కందుకూర్లలో యేదో ఒకటి దివి వారికి యిస్తే రాజీపడదగుంటారు. అయితే అందుకు నాయుడుగారు సుముఖంగా వున్నట్టు లేదు. దివి కొండయ్యచౌదరికి యమ్మెల్సీయే ఖాయం అన్న ధోరణిలో నాయుడిగారువున్నట్టుంది. దీనికి దివివారు యెంతదాకా అంగీకరిస్తారో వేచిచూడాలి. ఏమైనా, సర్దుబాటు కావడం సామరస్యంగా పోవడం యిద్దరికీ మేలుగనుక, యిరువర్గాలా పట్టుదలపల్లోవుంటే మందిది. ఈరాజీ ఫలితం తేల్తేగాని కందుకూరులో పోటీవుంటుందో లేదో చెప్పలేము.

పోతే-యీవారం కాంగ్రెసుబుకింగాఫీసు తెరవబడడంతో బెర్తులకోసం చేలంవెరిగా యెగబడ్డున్నారు. కనిగిరి అభ్యర్థిత్వానికి 18 నుండి అప్లయిచేసి, అర్రులు చాచుకొని వున్నారు. వారిలో 4, 5 గురు వెనుకబడిన తరగతులవారుకూడా వున్నారు. వెలిగండ్ల సమితిరాజు వెండిదండి పిచ్చిరెడ్డికికూడా వురవురమన్నది; అప్లైచేశాడట. హైదరాబాదువాసి, యేదో పత్రిక సంపాదకురాలు, ముఖ్యమంత్రి అంతరంగికురాలు లక్ష్మీకాంతమ్మ సన్నిహితురాలు అయిన శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మకూడా హైదరాబాద్‌లో ప్రయత్నిస్తుందట.

రాజ్యలక్ష్మమ్మ కొండపికికూడా అప్లయి చేసిందట. రోశయ్యనాయుడికి రాకపోతే యీమెకు వస్తుందని ఒక అభిప్రాయం. శ్రీమతి పవనిరెడ్డి ప్రభావతి పక్షంగా యే ప్రయత్నమూలేదని, అసలాతలంపే లేదని తెలియజేస్తున్నారు.

కొండపి మీద రైతు కమ్యూనిస్టులకు కన్నుంది. గుజ్జల యలమందారెడ్డి గత ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓడిపోవడం, మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో అయనకు యీ నియోజకవర్గంలో బాగానే ఓట్లు పడడం వారికి కొంత వూపుయిస్తూంది. యలమందారెడ్డిగాని, అయన భార్య శ్రీమతి సరళాదేవిగాని పోటీ చేయవచ్చునని వినిపిస్తూంది. ఇద్దరూ కాకపోతే ఇలవర సర్పంచ్ దివి శంకరయ్య వేయనచ్చుట పార్లమెంటు మధ్యంతర ఎన్నికల్లో పోటీ చేసి డిపాజిట్లు పోగొట్టుకున్న కొండెడ్డి ఓబులరెడ్డి కూడా పోటీకి వుబలాటపడ్డు వ్నాడు. రోశయ్యనాయుడు బరిలోకు రాకపోతే యిండిపెండెంటుగానైనా పోటీ చేస్తానంటున్నాడట. అంతకన్నా వెలితిచేసేవని మరొకటుండదు.

పొదిలిలో నారాయణస్వామి బరిలోకు నంగతి తేలగానే ప్రత్యర్థి ఎవరో మనుషులోంది బయట పడేట్టులేదు. రైతు కమ్యూనిస్టు రాష్ట్ర కమిటీ పోటీ చెట్టాలని పట్టుబడ్డాడంట. అయితే సాగరమ్మ కాశిరెడ్డికి గాని, స్థానిక కమ్యూనిస్టులకు గాని అంతయిష్టమున్నట్టు కనిపించదు. తప్పనిసరైతే కాశిరెడ్డి మోటుకోవచ్చు. కాశిరెడ్డి కాని పక్షంలో, శ్రీమతి గుజ్జల సరోజాదేవి, కోట పాటి గురవయ్యనాయుడి పేర్లు వ్యాప్తిలో వున్నాయి. ఆదీ కమ్యూనిస్టుల కథ. పోతే, నారాయణస్వామికి బరిలోకు వస్తే, అయన వ్యతిరేకులు సమితి మాజీరాజు ఎం. రామారెడ్డిని యిండిపెండెంటుగా పోటీ చేయించాలని ఆలోచిస్తున్నారట. జనసంఘం అభ్యర్థి మువ్వల శ్రీహరి సరే యిటూ తప్పదు.

ఎర్రగొండపాలెంలో పూల సుబ్బయ్య పోటీ ఖాయమట. పిడతల, కందులవారిలో బరిలోకు రానివర్గం సుబ్బయ్యను బలపరుస్తుందని వూహిస్తున్నారు.

దర్శిలో కొత్తగా వీరపనేని కోటయ్య పేరు వినవస్తూంది. మహానందకుకూడా అవకాశాలు బాగావున్నాయట.

ఒంగోలుకు యిప్పటికి 9 మంది అప్లికేషన్లు పెట్టుకున్నారట. టంగుటూరు ప్రకాశం వంతులు కోడలు శ్రీమతి అన్నపూర్ణమ్మ అభ్యర్థిత్వానికి అధిష్టానవర్గం కూడా సుముఖంగా వుండవచ్చునని వూహిస్తున్నారు. మాజీమంత్రి కొండా వారపరెడ్డి అడ్‌హాక్ కమిటీనుండి తన ఒక్కచేరేలా మెండ్ చేయించుకోవాలని తీవ్రంగా తంటాలు పడ్తున్నాడట. వీరిద్దరుగాక, దావలి సంజీవరావు, కొంపల్లి వాగేశ్వరరావు, గుండ్లాపల్లి ఆదినారాయణ, గంద్ర కోట శేషయ్య, పోతినేని శేషయ్య, తాటి వర్తి చక్రారెడ్డి, మోపర్తి వున్నయ్యచౌదరి అప్లయి చేశారట. 17 తేది జిల్లా అడ్‌హాక్ కమిటి సమావేశం. ప్రతిపక్షాల తరపున అన్నిపార్టీల సహకారంతో మాజీ యమ్మెల్యే డాక్టరు వి. వి. యల్. నారాయణ రంగ ప్రవేశం చేయవచ్చుననికూడా ఒకమాట.

—ఈ వారానికి యింతే సంగతులు!

—

మాతృవియోగము

పండుబండి రాలి పరలోక మేంచేస్తె
కన్నతల్లి తాను కన్నుమూస్తె
కలతపొందుతాడు కన్నీరవెడతాడు
ఎక్కు చేయమేను ఎఱసి రెడ్డి!

అఖిరైతె పైకము, అయిపోతె బత్తెమ్ము
వున్నకాస్త క్షణము వుండనీడు
కాలయముడు, యెవడుకడ్డాలమ్మబాబు?
చెట్టిగట్టుకోని పూగుతాడు?

కన్నుమూత (లేగుంటపాడు)

కవికి సన్నిహితుడు, కాంగ్రేసుభక్తుండు
సికిరిపర్వమ్ము పూతలమ్ము
బాసె కన్నుమూసె బ్రహ్మిరామవరం
ద్రవ్య రైతుపార్టి దద్దరిల్లె!

ఎవుడొ విక్షణమ్ము ఏనాడొ బోతుంది
మట్లొగలసి యిదొక మాయలొమ్మ
నమ్ముకోకు దీన్ని నవ్వెళగలవట్టి
తీసకెళ్ళి, నరుడ! మోసపోకు.

—

In the Court of
Sub - Judge at
Karimnagar.

E. P. No. 32 of 1971.

O S. No. 53 of 1970.

Kasaganti Govind Rao—D.H.
Javvaji Nampalli —J D.

The following property of J.D. Javvaji Nampalli is to be auctioned by the Sub - Judge Karimnagar on 23-2-1972 in the Court premises and further hearing will be held on 26-12-1972.

1. Survey No. 1118 Khasra No. 1302 area 2 acres 25 guntas, wet situate at Vemulawada Taluq Sirsilla. 2. Tiled house bearing No. 1-1-48 [new No. 1-2-63] situate at Vemulwada Taluq Sirsilla. East: House of Nallagonda, west:- House of Ramdas. South:- Lane. North:- Wet land. By Order.

P. V. NARAYAN RAO,
Advocate, Karimnagar.

ఎలక్షన్ ముచ్చట్లు (మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో వుండేవి మూడు గూపులనుకున్నారట; అందువల్ల తలా ఏదు స్థానాలు పంచుకోవాలనుకున్నారట. ఎవరెవరి పేర్లు వాళ్ళు యిచ్చుకున్నారు. బి. సి. కొండయ్య గారికి ఒక స్థానం అధికంగా, అంటే ఎనిమిదిగా ఇచ్చారట. ఆ అదనపు స్థానం పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారికి పోయింది. కాని పెళ్ళకూరును కొండయ్య గ్రూపు క్రింద లెక్క వేయడానికి లేదేమోనని పిస్తుంది.

అడ్‌హాక్ కమిటీ అధ్యక్షునిగా గునుపాటి రామచంద్రారెడ్డి; ఉపాధ్యక్షులుగా నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఒషీర్ అహమ్మద్; కార్యదర్శులుగా ఎం. సుందరాచారి, ఆనం భక్తవత్సలరెడ్డి; ట్రెజరర్‌గా రామిరెడ్డి దశరథరామరెడ్డి నియమితులైనారు. గునుపాటి మేగోరె కోటాలో వచ్చారటకాని, అదకూ ఆయన అధ్యక్షతకు సమ్మతించినట్టుంది. ఉపాధ్యక్షతలు, కార్యదర్శిత్వాలు ఆనం, కొండయ్య గ్రూపులు చెరి ఒకటి పంచుకున్నవి. ట్రెజరర్‌ను మేము ఆనం వారి వర్గం క్రిందనే లెక్క వేస్తున్నాము.

ఇక సభ్యుల్లో వర్గాల వారీగా విభజిందా లంటే—

17 తేది సమావేశం—పరిశీలకుడు షా

జిల్లా అడ్‌హాక్ కమిటీ సమావేశం 17 తేది ఉదయం 10-30 గంటలకు రామమూర్తినగర్‌లోని గునుపాటి గెస్ట్‌హౌస్‌లో జరుగుతుంది. ప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ పరిశీలకుడుగా ఆదిలాబాద్‌కు చెందిన ముస్లిమ్ శ్రీ షా పాల్గొంటారు జిల్లా అడ్‌హాక్ కమిటి సిఫారసుచేసే అభ్యర్థుల జాబితాను ప్రత్యేక దూతద్వారా 18 తేదికి హైదరాబాదు చేర్పించాలట.

ఆనం వారి వర్గం

ఊటుకూరు ఎర్రయ్య, పి. చెంచు రామయ్య (ఉదయగిరి సమితి ప్రెసిడెంటు), పెట్లూరు రాఘవరెడ్డి (వెంకటగిరి సమితి ప్రెసిడెంటు), పి. నరసింహప్రసాద్

మేగోరె వర్గం

రేబాల దమయంతీదేవి, ఈపూరు కుమారస్వామిరెడ్డి, పెనల గురవ్పరెడ్డి, ఎల్. వి. కృష్ణారెడ్డి, వి. జి. కె. యాచేంద్ర (వెంకటగిరి రాజకుమార్), జి. సుబ్బా నాయుడు (ఎం. ఎల్. ఎ.)

కొండయ్య వర్గం

బి.సి. కొండయ్య, వనా సుబ్రహ్మణ్యం, గంగవరపు తిరుపతినాయుడు, సోమిరెడ్డి రాజగోపాలరెడ్డి (శ్రీనివాస మహల్), మంగళగిరి నానాదాస్.

పెళ్ళకూరు రామచంద్రారెడ్డి ఒక్కడు ఒక వర్గంగా చెప్పవచ్చు; అంటే ప్రస్తుతానికి నాలుగో వర్గమన్నమాట.

అదనపు పేరు

మూడు వర్గాల నాయకులు ఏడేసి పేర్లు ఇచ్చి ఇంటికి తిరిగివచ్చిన తర్వాత ప్రదేశ్ అడ్‌హాక్ కమిటీ వాళ్లు అదనంగా మరో ఏడు పేర్లు కలిపారు. అడ్‌హాక్ కమిటీ వాళ్లే తమంతట తాముగా ఈ పేర్లు కలిపారో, లేక అదృశ్యంగా జిల్లాలోని వర్గనాయకులే కల్పించుకున్నారో తెలియదు. ఆ ఏడుగురు: మహమ్మద్ ఇస్మాయిల్ (నెల్లూరు న్యూస్ ఎడిటరు), నగల రమణయ్య (నెల్లూరు రాజుపాలెం), దక్కా మాలకొండయ్య (కొత్తవంగల్లుసర్‌పంచ్), అల్లం కృష్ణయ్య, శ్రీమతి లక్ష్మీమదనమోహన్ (గూడూరు న్యాయవాది శ్రీ పి. ఎస్. మదన్‌మోహన్ భార్య), పి. రాఘవులునాయుడు (బుచ్చి ధాన్యం వర్తకులు), పి. ఓబులురెడ్డి (బి. వి. విద్యార్థి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉదయగిరికాలువా గుండెమడకల వాసి) ఈ ఏడుగురిలో వర్గాలవారీగా లెక్కిస్తే 2-3-2 గా వుండవచ్చునేమో!

★ ★ ★

జిల్లా అడ్‌హాక్ కమిటీ ఆయుస్సు 17 తేది సాయంత్రం వరకే. ఈ అల్పాయుసు సంఘాన్ని గూర్చి ఇంతగా మాట్లాడు కోవలసిన అవసరం లేదుకాని, ఇందులో కొన్ని విస్తారవు విషయాలు వెల్లడయ్యాయి.

ఆనం సంజీవరెడ్డి - మేనకూరు గోపాల కృష్ణారెడ్డి గారలు ఒకే గ్రూపని అనుకొంటున్నారు వ్రజలు. అలాంటప్పుడు రెండు గ్రూపులుగా ప్రాతినిధ్యం పొందడమేమిటి? ఇందులో ఏదైనా కుంభకోణముందా? లేక నిజంగానే విభేదిస్తున్నారా? ఎగతాళి నిజం కాబోతుందా ఏమి? మొత్తానికి కడకు ఇవి రెండు వర్గాలే అవుతాయేమో; కాకతప్పదేమో!

యూత్ కాంగ్రెస్‌ప్రాతినిధ్యుడు శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డి ఆనంవాళ్ళకు రామభక్త హనుమానని అందరికీతెలుసు. ఇటీవల రఘునాథరెడ్డిగారి అనుచరత్వంవున్నా, పాత సంబంధాలను పూర్తిగా వదలుకోలేదు. అటువంటి కృష్ణారెడ్డి మేగోరె అభ్యర్థిగా అడ్‌హాక్ కమిటీలో చేర్చబడడమనేది కద్దూరమైన విశేషమే! అట్లనే వెంకటగిరి యాచేంద్రులవారు గోపాలకృష్ణారెడ్డి జాబితాలో వుండడం కాస్త ఆశ్చర్యాన్నే కల్గిస్తుంది. సుబ్బులునాయుడు మేగోరె అభ్యర్థి కావడం కొందరికి కొత్తగా కనపడినా, ఆశ్చర్యమైనదేమీకాదు.

ఈ వ్యవహారంలో మరో విశేషం— ఆనం సంజీవరెడ్డిగారు తప్పకొని, ఆనం వెంకటరెడ్డిగారికి గ్రూపు నాయకత్వమివ్వడం. ఇందులోని రహస్యమేమిటో తెలియదు.

ఏమైనా - జిల్లాలో గ్రూపుల పునర్ వ్యవస్థీకరణ జరిగేట్లుంది. అందులో సంభ్రమాశ్చర్యాలను కలిపే సర్దుబాట్లు, స్నేహితాలు వున్నా ఆశ్చర్యంలేదు. ఆ సంగతులు ఈవారం కాదు!

★ ★ ★

అభ్యర్థిత్వాలకు రష్ ఎక్కువగావుంది. పైపేస్టులకు మంచి గిరాకి వున్నట్లుంది. రామచంద్రారెడ్డిగారికి ఈ దరఖాస్తులను స్వీకరించడానికి, తమతమ అర్హతలను గూర్చి దరఖాస్తుదారులు చెప్పేది వినడానికి కాలం చాలుతున్నట్లులేదు. జిల్లా అడ్‌హాక్ కమిటీకి చేరినవికాని, నేరుగా ప్రదేశ్ కాంగ్రెస్‌కు పంపబడినవికాని, దరఖాస్తువేయకుండా అభ్యర్థిత్వాలు ఆశింపబడుతున్నవికాని చూస్తే; ఒక్కో నియోజక వర్గానికి కనీసం ఇరవైమందైనా దరఖాస్తుదారులుండబోతారనిపిస్తుంది. గురువారం సాయంత్రం వరకు నూరుకుపైగా దరఖాస్తులు చేరినట్లు రామచంద్రారెడ్డిగారు చెప్పారు. ఇక ఈ రెండు రోజుల్లో ఇంకో నూరైనా రాకుండా వుంటాయా? అభ్యర్థిత్వంవస్తే ఎం. ఎల్. ఎ. అయిపోయినట్టేననే భ్రమ వుండడమే యింతగా ఇంతమంది ఎగబడడానికి కారణం. ఏదో వీధి కొల్లబోయిందంటారే, సరిగ్గా ఆ విధంగానే వుంది టిక్కెట్ కక్కుర్తి!

అడ్‌హాక్ కమిటీకి అభ్యర్థుల సిఫారసు అంత కష్టం కాకపోవచ్చు. ఒక్కో నియోజక వర్గానికి మూడు పేర్లు పంపాలట. ఇంకా ఎక్కువ కూడా పంపవచ్చునట. అడ్‌హాక్ కమిటీ సభ్యత్వాలవలెనే, పేజీని పంచుకుంటే సరిపోతుంది! దీన్నిబట్టి పూహించదగినదేమిటంటే, జిల్లా అడ్‌హాక్ కమిటీ సిఫారసులకు పెద్దవిలువలేదు, ఇది కేవలం లాంఛనం మాత్రమే. అసలు నిర్ణయం హైదరాబాదులో, శేషముంటే ఢిల్లీలో జరిపి తేలుతుంది. హైదరాబాదు, ఢిల్లీలో వద్దించేవారున్నవారికి, జిల్లాలో సిఫారసుచేయబడినా, చేయబడకపోయినా ఒకటేననిపిస్తుంది. అందువల్లే ఎవరిదావు వారిదిగావుంది. ప్రక్కవాడినంగతి చూచే అవకాశం ఎవరికీ లేకుండా పోతున్నది.

★ ★ ★

ఈ నాడు ఏ గ్రూపుకూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలకు అభ్యర్థులను పెట్టుకోగలిగిన స్తోమత వున్నట్లు కనపడలేదు. టిక్కెట్ల విషయంలో గాక, గెలిపించుకొనే విషయంలో కొన్ని స్థానాలమీదనే కేంద్రీకరణ జరగవచ్చు.

సంజీవరెడ్డి గారున్నారను కొంటే; ఆయన మూడు నాలుగు నియోజకవర్గాలమీదనే కేంద్రీకరించవచ్చు. మేగోరె తన అభ్యర్థులుగా తెచ్చుకోవడం మీదకంటే, తన వ్యతిరేకులకు యిద్దరు ముగ్గురికి అభ్యర్థిత్వాలు రాకుంటే సంతోషపడవచ్చు. బి. సి. కొండయ్య ఇంకెన్ని చోట్ల పరిమితంగా వుండబోతుందని మా పూహ. ఈ పూహాగానాలను ఇప్పుడు చేయడం తొందరపడడమేమో నని పిస్తుంది మాకు. అందువల్ల వివిధనియోజక వర్గాల అభ్యర్థులవిషయం స్థూలంగా పరిశీలిస్తాము.

★ ★ ★

సూళ్ళూరుపేటలో వ్యక్తి ఎవరైనాకాని, పేరారెడ్డిగారి అభ్యర్థిత్వం మంచిదని అందరూ అభిప్రాయపడుతున్నట్లుంది. పిట్లలకాకుంటే మేగోరెకుకూడా ఆక్షేపణ లేకపోవచ్చు. కాంగ్రెస్ అధ్యక్షుని ప్రత్యేక తోక్యంలేకుంటె పిట్ల వెంకట సుబ్బయ్య అభ్యర్థిఅవతాడేమో. ఎం మునుస్వామి, చింతకాయల వీరాస్వామి పేర్లు కూడా సూచింపబడవచ్చు.

గూడూరులో ఎస్. సి. దరఖాస్తు పెట్టలేదు; టికెట్‌కుమాత్రం ప్రయత్నిస్తున్నాడు; టిక్కెట్ వస్తుందనుకుంటే కాంగ్రెస్‌లో చేరుతాడు, లేకుంటే స్వతంత్రుడుగా పోటీచేస్తాడు. ఈయన కొండయ్య వర్గం. వేమారెడ్డి రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వంకోసం మేగోరె తీవ్రంగా ప్రయత్నించబోతాడు. సంజీవరెడ్డికి అంత అనుకూలుడు కాదు రామచంద్రారెడ్డి. ఎస్. వి. కృష్ణారెడ్డిపేరు కొత్తగా వినబడుతున్నది. అభ్యర్థిత్వంకోసం ఆయన ఆరాటపడుతున్నట్లు లేదు; ఆయనపేరును యింకొకరు ప్రతిపాదించేట్లుంది. ఇక్కడ వేమారెడ్డి రామచంద్రారెడ్డి, ఎస్. సి, ఎస్. వి. కె పేర్లు పోతాయి. మధ్యలో శారదాంబ పేరు ఎందుకు వచ్చినట్లు? ఎస్. సి. గెలుపును సులభంచేయడానికా?

వెంకటగిరి ఓరేఃల్లిపే. అల్లం కృష్ణయ్యకు సత్యవేడు వాగ్దానం జరిగిందంటారు. ఇక్కడ మూడోపేరు వినబడడంలేదు.

రాపూరుకు సంజీవరెడ్డి సెలక్షన్‌లో సందేహంలేదనే మాటలిప్రాయం. నువ్వుల వెంకటరత్నం పేరుకూడా 'పానల్' లో పోవచ్చు.

నెల్లూరులో ఆనం వెంకటరెడ్డిగారి పేరు అకస్మాత్తుగా బలంగా దిగుమతైంది. మునిసిపల్ కౌన్సిలర్లు 29 మంది ఆయన్ను అభ్యర్థిగా పెట్టమని తీర్మానించారట; ఒక్కరు తప్ప పంచాయితీ ప్రెసిడెంట్లంతా ఆయన్నే కోరుతున్నారట. వెంకటరెడ్డిగారికి వుద్దేశ్యం వున్నదని చాలకాలంగా వినబడుతున్నదికాని, ఒక కుటుంబంలో ఇద్దరికి అడగడం బాగుంటుందా, వస్తుందా అనే సందేహాలు వారికేవుండినట్లు చెప్తుండినారు. మరి ఇప్పుడు అంత దృఢంగా రంగంలోకి దిగడానికి ప్రబల కారణ మేమిటో పూహకందడంలేదు. జిల్లాలో వ్యాప్తిలోవున్న నిరాధారమైన పుకార్లనుబట్టి గూపు శ్రేయోదృష్టితో, ముందు జాగ్రత్తగా వెంకటరెడ్డిగారు అభ్యర్థికాదలుస్తున్నారా అనే పూహాజనితమైన అనుమానం ఈ పటకీం కుట్టి పీడిస్తున్నది. ఊహలు ఒక్కోసారి తల్లకిందులుగా తప్పులవుతుంటాయికూడా! తనను బలపరచకుండా, వెంకటరెడ్డిగారు తనకు పోటీ రావడం ఎల్. వి. కృష్ణారెడ్డిలో తీరని ఆవేదనను, ఆవేశాన్ని కల్గించినట్లుంది. ఆయన వ్యక్తిత్వం వీడేట్లులేదు, ఇంటా బయటకూడా ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచేవాళ్ళు వున్నట్లున్నారు. ప్రశాంతంగా గ్రంథరచన చేసుకుంటూ, గుట్టుగా గిరిజన సేవచేస్తున్న వెన్నెలకంటి రాఘవయ్యగారు ఈ వయసులో ఈ రాజకీయాలలోకి ఎందుకు రావలసివచ్చింది అనిపించింది మాకు. ఈయనది అర్హతలున్న అభ్యర్థిత్వం మాత్రమేకాదు, అవకాశాలుండేదిగా కూడా అనిపిస్తుంది. నెల్లూరుసీటుకు ఇద్దరు మహిళలు దరఖాస్తు పెట్టారట. అందులో విమలమ్మ ఒకటి.

సర్వేపల్లికి దరఖాస్తుదారు లందరూ 'ఫాజర్స్'గా వున్నట్లున్నారు. నానాదాస్‌కు సంజీవయ్య హామీ వున్నదంటారు. దాసం పేరు సూచనకూడా జరగవచ్చు ఇండిపెండెంటుగా శంకరయ్య బదులు పోలయ్య వుండబోతాడేమో! ఎం. ఎ. పట్టభద్రుడైన ఇందూరుపల్లి రమణయ్య కూడా ఇక్కడ ఒక దరఖాస్తుదారు.

కోవూరుకు అభ్యర్థులబలంగావున్నారు. వేమారెడ్డి వెంకురెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, రేబాల దమయంతీదేవిలకు తోడు, 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నెల్లూరు విలేఖరి-నూజిల్లు ఛేర్మన్ నలమోలు గోపాలకృష్ణయ్య, ఇందుకూరుపేట రాజకీయవాది - డి. ఆర్. శిష్యుడు పముజుల వెంకటసుబ్బయ్య, సర్వోదయవాది నలబోలు బాలకృష్ణారెడ్డి, కోవూరు-డాక్టరు నరసింహులునాయుడుగారలుకూడా దరఖాస్తులు వేశారు. ఈ సీటు పెళ్లకూరుదని హైదరాబాదులో గట్టి 'టాక్'. అడ్‌హాక్ కమిటి ఛేర్మన్ మహమ్మదు ఇస్మాయిల్ దమయంతమ్మను వేరే సీటు చూచుకోమని సలహా యిచ్చారంటారు. ఈ మాట ధృవపడలేదు. వేమారెడ్డి వెంకురెడ్డిగారిని అడ్‌హాక్ కమిటీలో కికూడా తీసుకోలేదంటే, కొంచెం బాధకలిగింది.

అల్లూరుసీటు పాపిరెడ్డిగారిదేనని మా పూహ. విమలమ్మ, మేనకూరు శ్రీనివాసులురెడ్డిగారలుకూడా అభ్యర్థులు. ఆర్. డి. ఆర్. పేరుకూడా వినబడుతుంది. మేగోరెకు గట్టి పట్టుదలవుండే స్వంత సీటు ఇది.

కావలిలో సుబ్బులునాయుడు, కొండవనాయుడు, అయ్యపరెడ్డి, డి. ఆర్., లెక్చరర్ మాధవరావు, అనంతపురం గ్రామవాసి ఎం. నాగిరెడ్డి వగైరా వగైరా చాల పేర్లున్నాయి. ఆఖరుకు సుబ్బులునాయుడు, కొండవనాయుడు, డి. ఆర్. పేర్లు పంపబడవచ్చు. నాగిరెడ్డికి సంజీవయ్యకు ముఖ్యుడైన ఒక పాత్రికేయుని సిఫారసు వుందట.

ఉదయగిరిలో ఇరవై మందైనా వుంటారు. ఈ సీటును ముస్లింకు ఇవ్వాలని ఒక సూచన; అప్పుడు ఉదయగిరి సర్‌పంచ్ అబ్దుల్‌ఖాదర్ ఒక అభ్యర్థి అవుతాడు. నెల్లూరున్యూసు ఇస్మాయిల్‌కూడా దరఖాస్తుదారుడట. మాజీ ఎం. ఎల్. ఎ. కాసిం వెంకటరెడ్డికూడా దరఖాస్తువేశారు. ఆయన భార్య రమణమ్మకూడా దరఖాస్తు వేయవచ్చునంటారు. గణపం కృష్ణారెడ్డి, గణపం రఘురెడ్డి వగైరా వింజమూరీయులవే మూడునాలుగు వున్నట్లున్నాయి. సమితి ప్రెసిడెంటు పి. చెంచురామయ్య దరఖాస్తువుంది. ఈయన యాదవ, విద్యావంతుడు, వెనుకబడిన తరగతులవాడుగా బలమైన అభ్యర్థిత్వం. కోడి రామయ్య చౌదరి వుండనే వున్నాడు. ఉదయగిరికి చెంచురామయ్య, కోడి రామయ్యచౌదరి, ఇంకో ముస్లింపేరు పంపబడవచ్చునేమో!

ఆత్మకూరు కొండయ్యకు ఖాయమని మనం అనుకునేమాట; కాకుండా చెయ్యాలనే అంతరంగిక ప్రయత్నమూ వున్నట్టుంది. గుండాల రమణారెడ్డిగారు తనకు టిక్కెట్‌వస్తే ప్రచారం కాలినడకనతప్ప, కారులో అడుగుకూడా పెట్టరట; ఆదర్శమైన అభ్యర్థి అనిపించుకోవాలనుకున్నట్టుంది. డాక్టర్ సుందరరామరెడ్డి శ్రీహరి నాయుడు అభ్యర్థిత్వాలున్నాయి. ఆఖరుకు కొండయ్య, రమణారెడ్డి, శ్రీహరినాయుడు పేర్లు ప్రతిపాదితమవుతాయనిపిస్తుంది.

—ఇదీ వివిధనియోజకవర్గాల పరిస్థితి అయితే యిక్కడ గమనించవలసింది మూడు హరిజనస్థానాలు, స్త్రీ-ముస్లిం-బలహీనవర్గాలకు మూడుపోతే మిగిలేది 5 సీట్లు. ఇందులో ముగ్గురు రెడ్లు ఇద్దరు కమ్మవాళ్లు రావచ్చు. ఈ సర్దుబాటే చిక్కుసమస్య. అడ్‌హాక్‌కమిటీ ఏమిచేస్తుందో ఏమో!

——

నోటీసు

గూడూరు గ్రామకాపురస్తులు, షేక్ మొహిద్దీన్‌సాహెబ్ (వుంకప) షేక్ పాదాసాహెబ్‌గారి కుమారులు షేక్ హాసిం సాహెబ్, షేక్ నజీర్ అహ్మద్‌సాహెబ్ షేక్ ఫిరోజ్ బాషసాహెబ్

4 షేక్ బాషాసాహెబ్ కుమారుడు షేక్ కాలేషాసాహెబ్‌గార్లు ఇందువల్ల యావన్మందికి తెలియజేయడమేమనగా: గూడూరు టౌను గూడూరు మునిసిపాలిటీలో చేరిన కొత్తవార్డు నెం. 4 డోరు నెం. 59 గల మిద్దె ఇల్లు కాశీస్వం మా కునంపూర్ణహక్కు అనుభవము కలిగియున్నది. సదరు ఆస్తియందు కాలి మా పితకుగాని, ఆదార్ల పార్లపల్లి కాపురస్తుడు షేక్ కాలేషాసాహెబ్‌కుగాని ఎలాంటి హక్కు లేదు. సదరు ఆస్తిని షేక్ కాలేషాసాహెబ్ గూడూరు కాపురస్తురాలు పెరుమారెడ్డి బుజ్జెమ్మకు నామకార్థముగా విక్రయించినట్లున్నూ సదరు బుజ్జెమ్మ సదరు ఆస్తిని యితరులకు అడమానము వగైరా పరాధీనములు చేయదలచినట్లున్నూ మాకు తెలియుచున్నది. పైవిషయములను గురించి మేము పై వార్లకు నోటీసుల గూడాయిచ్చియున్నాము. కాబట్టి యిందువల్ల యావన్మందికి తెలియజేయుడమేమనగా సదరు ఆస్తిని పై వార్లవల్ల ఎవరుగాని అడమానములు, విక్రయములు చేసుకోగూడదు. అట్లు చేసుకొన్నయెడల మమ్ములను బద్ధగించ నేరవని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు,

—1. షేక్ హాసింసాహెబ్.

—2. షేక్ నజీర్ అహ్మద్.

—3 షేక్ ఫిరోజ్ బాషాసాహెబ్.

—4. షేక్ కాలేషాసాహెబ్

వెంకటగిరి డి. ము. కోర్టులో

S. C. 116 of 71

కందనూరు సుబ్బమ్మ —వాది.

వెలంపాటి పెద్దగురుస్వామి s/o పోలెయ్య అనువారికి —ప్రతివాది.

ఈ నెంబరు వాదిపేర నీవు మరియు నందిగురవయ్య వ్రాయించియిచ్చినప్రామిసరీ నోటుబాకీకి దావా దాఖలుచేయగా నీకు నోటీసునిమిత్తం 24-1-72 తేదిన వాయిదా వేసినారు. గాన ఆరోజు పగలు 11 గం. పైకోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపకొనని యెడల నీ పరోక్షమున దావా తీర్మానము చేయబడును.

—బి. రామదాస్, వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్‌కోర్టులో

E. P. 193 of 69 S. C. 322 of 68

సయ్యదు జాఫర్ సాహెబు —డి. హో.

1. షేక్ ఇస్మాయిల్‌సాహెబు అండ్ అదర్సు —జె. డి. లు

షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారియెదుట 24-1-72 తేది పగలు 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు యాలం వేయబడును.

ఆస్తి వివరం: నెల్లూరు రి॥ డి॥ ఇలాకా నెల్లూరు స॥రి॥ గోనెల్లూరుమునిసిపాలిటీ చేరిన నెల్లూరుటవున్‌బిడేసాహెబుపేటలో జె. డి.లకు హక్కు అనుభవంగలస్థిరాస్తివివర : వార్డునెం. 21, డోరు నెం. 81 గల పెంకుటిల్లు కాళీస్థలం హద్దులు [తూ] మునిసిపల్ సందు [ద] లాలామియ్యాసాహెబు యిటి గోడ [ప] రసూల్‌ఖాన్ ఖాళీస్థలముకు యీ యింటి సొంతగోడ [ఉ] డిటో డిటో యీ హద్దులోగల కట్టుబడి పెంకుటిల్లు వసారానహా షుమారు 3½ అంకణములు షుమారు 3½ అంకణముల కాళీస్థలము, యీ యింటికి అమర్చిన తలుపులు ద్వారబంధములు, అలమరలు, కిటికీలు, అడుగు స్థలం, యిందుకు సంబంధించిన యావత్తు హక్కులతోసహా.

షరా: మహమ్మదీయ చట్టప్రకారం జె. డి. లకు పూర్తిహక్కు కలిగియున్నదని చెప్పను వేలంనకు తేబడినది. డి. హో. వాల్యు రూ. 2000 అమీనావాల్యు రూ. 570 లు.

—కె.వి. నరసింహారావు, అడ్వకేటు

లోకవృత్తం

(శివపేటికొరవ)

వ్యక్తిత్వమైనప్పటికీ, అవాణిని సర్వనాశనం చేయబూనిన హంతకులతో, కిరాతకులతో చేతులు కల్పినారు. కల్పిత మూర్తిగా ప్రచరించిన చైనా అపూర్వంగా వచ్చిన ప్రజావిప్లవము, మహోప్లవాన్ని కాదు; అవిచ్ఛిన్నంగా, అమానుషంగా, పైశాచికంగా ఎదుర్కున్న దుష్టులను, దుర్మార్గులను, ఖానికోర్డును, అనాగరకులను బలపరచింది.

అమెరికాలో పాలకవర్గాల్ని అండిస్తున్నారు. తమదోషం లేదని మనకు లేఖలు వ్రాస్తున్నారు. ఇక తమకిష్టంలేనివారిని వ్యతిరేకులు మళ్ళీ పదవికి రానివ్వరేమో? కాని అకస్మాత్తుగా పదవికి వచ్చినవారు కొంపముంచేవారైతే మళ్ళీ ఎన్నికలయ్యేవరకు పదివుండకతప్పదా? ఈలోగా ప్రళయమే యాతన పడవలసిందేనా? ప్రపంచంలో అప్రతిష్ఠపాలై పోవలసిందేనా? ఎన్నికలు మళ్ళీ వచ్చేలోగా, ప్రజలకు కంటికిప్రాయమైన పాలకవర్గం వైదొలగడానికి మార్గం అన్వేషణ కావలెను.

చైనాలో పార్టీ గుడ్డిదైతే దానికండ్లు తెరిపించడానికి ప్రపంచంలోని ఎరుకలి ఉద్యమం పూనుకోవలెను. చైనా ప్రజలకు నిజంచెప్పి, ఆ ప్రజలు జాగృతిపొంది, నవరించుకున్న - లేక - నూత్నంగా ఏర్పరచుకొన్న పార్టీద్వారా పాలకవర్గంలో మార్పు వచ్చేమార్గం కావలెను. చైనా ప్రజలకు విమోచనమార్గమే ప్రపంచశాంతికి సమకారి.

చైనా-అమెరికా రాజకీయ విధానాలను ఆయాప్రజలు తుంగల్లోతొక్కి తిరుగుబాటు చేయవలసిందని మేము కోరడంలేదు. ఆయా విధానాలలోనే ప్రజల సౌఖ్యక్షేమాలకు నిజంగా హితమైన పాలకవర్గాలు రావలెనని, అది గ్యారంటీచేసే ఉపాయాన్ని ఎరుకవలెనని ప్రపంచంలోని ప్రజాస్వామికులను, మార్క్సిస్టులను కోరుతున్నాము. సత్యాన్ని గమనించిన అమెరికా ప్రజాస్వామికులు, చైనా మార్క్సిస్టులకూ వారు సాయపడి ఆయా రాజ్యాలలో వ్యతిరిక్తాన్ని నెరవేర్చే, ప్రజాశ్రేయానికి ఆశయాలకూ అనుకూలంగా వర్తించే నాయకులు పదవులలోకి వచ్చేటట్లు చేయవలెను.

బాంగ్లాదేశ్ పోరాటం మన పోరాటమైనట్లే, అమెరికాలోనిప్రజాతిష్ఠంప్రపంచ వ్యతిరిక్తస్వామికశక్తులు అవిష్టం కావలెను. చైనాలోని ప్రజా శ్రేయస్సు-పార్టీ ఆశయం తమ కార్యక్రమమై, తమ ధర్మమై వ్యవహరించ మార్క్సిస్ట్ శక్తులన్నీ వర్తించవలెను.

ఇది ఆరగనినాడు మా ప్రపంచమంతా హుంకిక్కి-దోపిడి మూకలకు, దుర్మార్గపు నేతలకు ఎదురులేని భూమండలంగా ఈ పృథివి మారిపోతుంది.

ఈ దారుణమైన పరిస్థితి మారిపోవలెను. ప్రపంచాన జాగృతి కలగవలెను. ప్రదేశానికాదేశం తనలోని స్వాతంత్ర్య సమరాలను బుగ్గిలో కల్పుతూవుంటే, ఇతరులు కల్పించుకోరాదనే దుష్టపద్ధతి పోవలెను.

ప్రపంచంలోని ఆశయ సంపన్న శక్తులారా, ప్రజాస్వామికులారా ఏకంకండి! ఏ రాజ్యపాలకవర్గం దుర్మార్గం చేసినా, దానినెత్తిపిడ కట్టిమని చెబ్పవేసే మార్గాన్ని అన్వేషించండి! లేకుంటే మన బోంట్లం ఈ ప్రపంచంలో జీవచ్ఛవాలుగా వుండిపోవలసిందే! అది కుదరదు. కావున, ఇక లేవండి, అందర్నీ మేల్కొలపండి. దీనిని చిల్పిక రండి.

——

మాటకచేరి

(శివపేటికొరవ)

టికీ, అప్పుడు వుట్టుకొస్తుంది యెక్కళ్లేని శ్రద్ధ! 'మా వాడు డాక్టరే కావాల'ని ఇంకే దేదో కావాలని అరాటపడ్తాం; వీలుంటే డొనేషన్లు కుమ్మరింది సీట్లు కొనుగోలు చేయడానికి సిద్ధపడ్తాం! ఈదొర్యాగ్య దేశంలో చదువుకూడా ఒక లాభసాటి వ్యాపారంగా, బజార్లో డబ్బుపారేస్తే దొరికే వస్తువులా చలామణి అవుతూందాయె! కాలగంగాధరతిలక్ అన్నట్టు-

"భూమి తనచుట్టు తాను తిరుగుతూ ధనవంతుడి చుట్టూతిరుగుతూంది". భూమేతిరగంగా, చదువులుమాత్రంతిరక్కే మవుతాయి! అందువల్లనే ఈ unhealthy competition; మెరిటువున్నవాడుడబ్బు నంలో పోటీపడలేక పోతున్నాడు. వునాది దృఢంగా పేర్పరచుకోవాలనే తలం పులేకపోవడంవల్లే కలిగే అనర్థాలివన్నీ.

ఎట్లాంటి వునాదిని బలంగా నిర్మించేందుకు సైనిక్ స్కూలు ప్రయత్నిస్తుంది. సైనిక్‌స్కూలు అనగానే 'లావలాన్‌బాట్లు వేసి లాగమంటాయి' కాబోలనని మనలో ఒకభయం. కాకియూహారం, తుపాకీలు, పిస్టళ్ళు కళ్ళకు కన్పిస్తాయి మనకు. మిలిటరీలో చేరాలంటేతప్ప సాదాచదువులకు పనికిరాని స్కూళ్ళని ఒక దురభిప్రాయం! మా పిలగాడికి అట్లాంటి మిలిట్రీ చదువులు యెందుకులే; యేదో నాలుగు ముక్కలొస్తే చాలు- అని 'అబ్బరం' చేస్తాం. అక్కణ్ణే వాడి భవిష్యత్తు తెగనరకబడ్తూందని గమనించం.

సోమయాజులుగారబ్బాయి రేపు మిలిటరీలోనే చేరాలని, తుపాకీయే పట్టుకోవాలని యెక్కడా రాసిపెట్టలేదు. డాక్టరు చదువుకే పోవచ్చు; ఇంజనీరే కావొచ్చు; లెక్చరరే కావొచ్చు. పిల్లలు కట్టుకోవాలన్నా వునాది బలంగా పడాలి; సైన్‌స్కూలు దేనికి అదే!

1971-72 హెచ్.యస్.సి. పరీక్షలకు కోరుకొండ విద్యార్థులు 46 మంది కూచుంటే, 46 మంది పాసయ్యారు. మొదటి డివిజన్లో 5 మంది, రెండవ డివిజన్లో 39 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాంటి చదువు మనపిల్లలకివ్వాలని, అంతటి వునాదిపీద వాడి భవిష్యత్తు లేవాలని అందరూ అశిస్తే, ప్రయత్నిస్తే కొంతకు కొంతైనా కృతకృత్యులు కావొచ్చుగదా!

సోమయాజులుగారు అంత దీక్షగా, పట్టుదలగా చదివించారు గనుకనే అయన కుమారుడు యేసు కేంద్రాలకు ఫస్టున వచ్చాడు. ప్రభుత్వం ఆ అబ్బాయికి సంవత్సరానికి రు 2525 లు మెరిట్ స్కాలర్‌షిప్ యిస్తుంది. ఉన్నతమైన భవిష్యత్తు నిస్తుంది. అంతకన్నా యేంకావాలి కన్నవారికి.....?

' ' '

మిల్క్‌ప్రాజెక్టు సీసాలస్కీము



నెల్లూరు మిల్క్‌ప్రాజెక్టులో జనవరి 6 న శేది సీల్డుసీసాలు పద్ధతికి ప్రారంభోత్సవం జరిగింది. ఎడమవైపు చిత్రంలో ప్రాజెక్టు మేనేజరు ఎం. సి. సుబ్బారెడ్డి ఒక సీల్డు పాలసీసాను వ్యవసాయశాఖా అధికారులకు అందిస్తున్నాడు- ఆరీ దుకేలెండి! కుడివైపు చిత్రంలో సీసాకు పాలు నింపడాన్ని, సీలు చేయడాన్ని చూడవచ్చు. ప్రస్తుతానికి ఈ కార్యకలాపాలు చేతితోనే జరుగుతున్నాయి.

వీటో కొంచెం పుణ్యం సంపాదించుకొందామని ముక్కోటినాడు రంగడ్ని సేవించడానికి వెళ్ళిన భక్తకోటికి, రెండు రోజులు తిరక్కముందే చేతులు కందగడ్డల్లాగా వాచిపోయాయి! అది రంగడిచ్చిన శాపమూకాదు, ముక్కోటి మహాత్మ్యమూ కాదు. 'కలరానూడుల' ప్రభావం! ఆరోగ్యశాఖవారు రెండుజట్లుగా చేవాలయం అవరణంలోవలే వైకాయించి, భక్తిపారవశ్యంలో ఓలలాడుతున్న జనాన్ని, ఒక్కర్నీ తప్పిపోనివ్వకుండా, లాక్కొచ్చి, బలవంతకార్యాహ్మణార్థంగా 'కలరానూడుల' గుచ్చివంపారు. కలరా సూదనలు అక్కడక్కడా కన్పిస్తున్నాయి గనుక ప్రకాశనరీగా సూదులు వేయడం మందిదే; ఎవరూ కాదనరు. ఇలాంటివి బ్రిటిష్‌కంగా వేయించుకొనే నైజం మనలో యింకా కలగనిమాట నిజమే! గొంతుమీదికిరాగదే పట్టించుకోని మాట వాస్తవమే!

వచ్చేదిక్కు యెక్కడంజేసి- ఈ పాముహిక సూదిమందులచికిత్సలో మన ఆరోగ్యశాఖ దొరలు తగిన జాగ్రత్త తీసుకోవడం లేదు. భద్రమాసుకొని సూదులు 'గుచ్చడమే'పని! ఎంతమందికి సూదులు వేశామన్న లెక్కలు వారికి ముఖ్యంగా వున్నాయిగాని, ఆ సూదులు యెలావున్నాయి; ఆ మందు శుభ్రంగావుందా అన్నది వారు కేర్ చేయడమేలేదు.

ముక్కోటినాడు కొన్ని వేలమందికి సూదులు గుచ్చారు. ఆ సూదులు సరిగా స్టెరిలైజ్ చేయలేదు; పరిశుభ్రంగామాలేవు. కాసిన్ని వేస్నీళ్ళలో అదరాబాదరా మంచడం, గుచ్చడం! సిరెంజ్‌లో రక్తం వచ్చినా వట్టించుకొనేదిలేదు. ఇంతమాది యిచ్చి రచ్చుకోపొమ్మని తరిమేయడం! విధిలేక, తప్పించుకొనిరాలేక సూదులు పొడిపించుకొని వచ్చినవారిలో చాలామంది ప్రక్కరోజున్నే మందాలువాచ్చారు. రెండురోజులకు చేతులుగిడ్డకట్టి, హాస్పిటల్ పాలు కావల్సివచ్చింది. దానికి మళ్ళీ మందులుమాకులు! మాత్రల్తోనయంకాకపోతే గద్ద 'ఓపెన్' చేయాలి; రక్తుర్టాలి; చూడండి- ఆరోగ్యం పరిరక్షించడానికి కంకణం కట్టుకున్న మహానుభావులు ఎంత చెడ్డ తెచ్చిపెడ్తున్నారో! పనికిమాలిన ఆ సూదిమందులవల్ల యింత అనవసరపు భర్పు; శ్రమ కల్గిస్తున్నారో చూడండి! ఆ సూదుల్ని కాస్త స్టెరిలైజ్ చేసి, భద్రంగా వుంది, జాగ్రత్తగా పొడిస్తే వాళ్ళ పొమ్మేం పోతుంది? వాళ్ళనామాట అడిగేవాళులేదు; ఎన్నిసూదులు పొడిచారని రికార్డు చూచేవాళ్ళేగాని, మొత్తశుభ్రంగా చేశారని అడిగే దిక్కెవరు? అందుకని వాళ్ళయిష్టం; పనంయిలా యిబ్బంది పడ్తున్నామనే స్పృహా వాళ్ళకేకోశానా వుండదు. ఇదీ మన దౌర్భాగ్యపు ఆరోగ్యశాఖ!!

——

జిమ్మార్తు

సంవత్సరం చందా	రు. 16-00
6 మాసములకు	రు. 8-00
ప్రతివొకటి	రు. 0-80



దిగుబడి నధికం జేసే గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు వాడితే, అధిక లాభాలు ఖాయం.
ఎక్కువ పోషక పదార్థాలున్న గ్రోమోర్ కాంప్లెక్స్ ఎరువులు అన్ని రకాల పైర్లకు బాగా పనికొస్తాయి, ఎందుకనంటే :
■ వాటిలో నత్రజని పూర్తిగా అమోనియా రూపములో లభించును. ■ వాటిలో ఉన్న భాస్వరాంశం పూర్తిగా నీటిలో కరుగుతుంది. ■ అవి గుబ్బ గుబ్బగా ఉండటం వల్ల అన్ని విధాలా అనువైనవి.
గ్రోమోర్ వాడటం వల్ల పంట దిగుబడి ఎట్లా పెరిగేది దేశం అంతటా వేలకు వేల రైతులు తెలుసుకున్నారు. మీరు కూడా గ్రోమోర్ వాడి లాభాలు సంపాదించండి!

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 గ్రోమోర్ యూరియా 46-0-0
గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 20-20-0

మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు మీకు దగ్గరలో వున్న ప్రైవేటు వారి ఎరువుల డిస్ట్రిబ్యూటర్ల వద్ద కొనండి.



చేనుకు చేవ
రైతుకు రొక్కం—
గ్రోమోర్

coromandel gromor
కోరమాండల్
ఫెర్టిలైజర్స్ లి.

AIYARS-CF. 158 REV. TL-AP

చిత్ర జగత్

కొలను బ్రహ్మానందరావు

★ 'సరదారాముడు' దర్శకుడుగా ప్రకాశరావు: ఇది మంచిమార్పే!
★ శ్రీకృష్ణసత్య-ఏ ఘట్టమూ పరిపక్వత చెందలేదు: నీరసంగావుంది!
★ ఘంటసాలకు శిష్యుల సత్కారం

దర్శకుని మార్పు

'శ్రీకృష్ణదేవరాయలు' చిత్రాన్ని విడుదలచేసిన తర్వాత ఎం. ఎస్. రెడ్డి గారు తీయబోయే చిత్ర వ్యవహారంలో ఒక ముఖ్య మార్పుచేశారు. అది మంచిమార్పుచేశారు.

నటులుగా మారిన సినిమా కవులు!

సి. నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు, పింగళి, ఆరుద్ర, రామలక్ష్మి-ఈ పేర్లన్ని తెరమీద కనిపించేవే; కాని ఆ పేర్లుగల వ్యక్తులు మాత్రం తెరమీద దర్శనమివ్వరు. జగ్గయ్య యీ ఆరుగురు సినిమా కవులను తెరమీదికి లాక్కొస్తున్నాడు. సౌభాగ్య కళాచిత్ర వారి 'శెభాష్ పాపన్న'లో యీ కవులందరూ ప్రొఫెసర్లుగా తెరమీద కనిపిస్తారట ప్రిన్సిపాలు నాగయ్య.

కొసరాజు పాత 'రైతుబిడ్డ'లో హీరో; ఆ రోజుల్లో వేషాలు వేసేవాడు పింగళి మంచి స్టేజినటుడు ఒకటి రెండు చిత్రాల్లో నటించాడు! దాశరథికూడా అడపాదడపా చిన్న వేషాల్లో కనిపించాడు. ఆరుద్ర, రామలక్ష్మి, సినారె తెరకు క్రొత్త!

'సరదారాముడు' చిత్రానికి వి. ఎస్. నారాయణను దర్శకుడుగా నియమించారు. కార్యక్రమం కొంత నడిచింది. కాని కొన్ని స్వల్పవ్యవహారాలు రామారావు వరకు వెళ్ళినందువల్ల, రెడ్డిగారు నారాయణను తొలగించి, 'ప్రేమనగర్' ఫేమ్ కె. ఎస్. ప్రకాశరావును దర్శకుడుగా నియమించారు.

ప్రకాశరావు ప్రతిభావంతుడైన దర్శకుడు. ఇప్పుడు 'ప్రేమనగర్' చిత్రాన్ని తమిళంలోకూడా ఆయనే డైరెక్టు చేస్తున్నారు. నటీనటుల్ని అదుపులో వుంచి నటింపచేయగల సామర్థ్యం గల వ్యక్తి. రామారావు హీరోగా ఆయన ఇంతకు ముందు 'స్త్రీజన్మ' చిత్రాన్ని డైరెక్టుచేశారు. హీరోలిద్దరూ ఆయనకన్న జూనియర్స్ కాబట్టి ఆయన చిత్రాల్లో ఆ నటుల నటన బాగుంటుంది.

ఇప్పుడు ఎం ఎస్ రెడ్డిగారు ప్రకాశరావును నియమించి మంచిపని చేశారనే అనాలి.

శ్రీకృష్ణ-సత్య

మొన్నీమధ్య తిరుపతి వెళ్ళినప్పుడు 'శ్రీకృష్ణ-సత్య' చిత్రాన్ని చూశాను. ఆ చిత్రంమీద ప్రజల్లోనూ, యిక్కడ పరిశ్రమలోనూ పెద్దఆశలు వున్నాయి. ఎట్లా వుందో చూద్దామని వెళ్ళిచూడగా చాలా నిరాశకలిగింది.

మొదటి గంటన్నర సేపూ చిత్రం చాలా మందంగా నడిచింది. మహిరావణ కథ జరుగుతున్నంతసేపూ 'శ్రీకృష్ణవిజయం' గుర్తుకొచ్చింది. ఆ తర్వాత శ్రీకృష్ణతులాభారం కథ ప్రారంభమవగా పాతచిత్రం గుర్తుకొస్తుంది. తులాభారం ముగిసిన తర్వాత రాయబారం మనం ఎన్నో సార్లు చూశాం. స్టేజి నాటకం కన్నా ఏమంత గొప్పగాలేదు. ఇంతకుముందు ఎన్ ఎ.టి. వారి సీతారామకళ్యాణం, శ్రీకృష్ణపాండవీయం చిత్రాల స్థాయిలో ఈచిత్రం లేదు.

ఇక నటీనటుల్ని గురించి చెప్పుకోవలసిందేమీలేదుకాని, జయలలిత జమున కన్నా గొప్పగా చేయలేదు సరికదా, నారదమునియందు 'మాట మీరగలడా' అని డ్యాన్సు చేస్తుంటే అప్రాత ఔచిత్యం నశించి చింతామణి గుర్తుకొచ్చింది.

చిత్రం చూస్తున్నంతసేపూ మనకు భక్తిభావమూ కలగదు; పరవశించిపోము. విశ్వరూపదర్శనం శ్రీకృష్ణ పాండవీయం,

—తరువ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

కె. వెంకటేశ్వర్లు నెల్లూరు

ప్ర: పత్రికలవాళ్ళు విమర్శించిన 'ప్రేమనగర్' ను ప్రేక్షకులు ఆదరించారు; పత్రికలు మెచ్చిన చిత్రాన్ని ప్రేక్షకులు నచ్చరు. అవునా?

జ: ప్రేమనగర్ పై పత్రికలవారు చేసిన విమర్శల్ని ఆ నిర్మాతకూడా అంగీకరించారు. కాని ప్రేక్షకులు మాత్రం ఆ తప్పులు పట్టించుకోకుండా నటీనటుల ప్రతిభ, ప్రదర్శనంలో లీనమైపోయారనిపించింది. చాలా వరకు ప్రజలు పత్రికలు దగ్గరలోనే వుంటున్నారు.

యం. సుబ్బారావు నెల్లూరు

ప్ర: ఒకేవారంలో విడుదలైన అందంకోసం పందెం, మహావిష్ణు మహిమ, మరానా దొంగలు, సికింద్రాబాద్ సి. ఐ. డి. చిత్రాలు నెల్లూరికి రాలేదు; కారణం?

జ: థియేటర్లు దొరికివుండవు.

ఎస్. వి. కృష్ణారావు నెల్లూరు

ప్ర: రామారావు పౌరాణిక, జానపద, సాంఘికాల్లో అందెవేసిన చేయి. నాగేశ్వరరావు కేవలం సాంఘిక చిత్రాల్లో మాత్రమే హీరో. రామారావు సాంఘిక చిత్రాలే ఎక్కువ శతదినోత్సవాలు చేసికొన్నాయి. మరి నాగేశ్వరరావు గొప్ప దనమేమిటి?

జ: ఇది కేవలం మీరు అభిమానంతో అంటున్నమాట. ఇలాంటి ప్రశ్నలకు సమాధాన మివ్వటం నేను మానేశాను. ఇకమీదట ఎవరూ యిలాంటి ప్రశ్నలు పంపవద్దని చెప్పడానికే దీనికి ఇక్కడ స్థానమిచ్చాను. రామారావు కన్నా ముందే నాగేశ్వరరావు జానపద హీరో అనిపించుకున్నాడు. 'సంసారం'నుండి సోషల్ హీరో అయ్యాడు. ఇక పురాణాంటారా; ఆయన కాలుపెట్టిందే 'సీతారామ జననం'. 'చెంచులక్ష్మి'లో మహావిష్ణువుగా చూశారా మీరు?

ఎ. బాబురావు సూళ్ళూరుపేట

ప్ర: యస్వీ రామారావుతో యం. యస్. రెడ్డి తీస్తున్న 'సరదారాముడు' యెంతదాకా వచ్చింది?

జ: ప్రస్తుతానికి డైరెక్టరు మారారు ఇంకా సెట్టుకు వెళ్ళలేదు.

టి. జయపాల్ నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణసత్య'లో శ్రీరాముడు విశ్వరూప సందర్శనం చూపుతాడు. రాముడు నరుడేకదా; నరుడికాశక్తి వుందా? ఇది యేపురాణంలోవుంది? శ్రీరాముని జాంబవంతుడు కోరింది మన్మథయుద్ధమేకదా! అందుకే రాంబవంతుడు వివిధాయుధాలను గోడకు కొట్టి యుద్ధం చేస్తాడు. కృష్ణుడు పిల్లనగ్రోవితో జాంబవంతుని గర్వమణుస్తాడు. పిల్లనగ్రోవికూడా ఆయుధమేనా? చివర సత్యభామ మీరాబాయిలాగా తయారైంది. ఇదెక్కడిది? దేవముని అన నారదముని యెదుట సత్యభామ అంగప్రదర్శనంతో నృత్యం చేయటం అసభ్యంకదా? రాయబారంతో చిత్రం ముగించి; అని కృష్ణసత్య అన్న పేరుకు యెలా తగివుంది?

> **ప్రశ్నోత్తరాలు**
>
> పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి
>
> **కొలను బ్రహ్మానందరావు,**
> 7—నాగేశ్వరరావు రోడ్డు,
> టి. నగర్, మద్రాసు—17.

జ: ఇటీవల తిరుపతిలో 'కృష్ణసత్య' చూదాను. మీకు కలిగిన సందేహాలే నాకూవచ్చాయి. ఆధారాలకోసం అన్వేషిస్తున్నాను.

షేక్ ఇస్మాయిల్ కందుకూరు

ప్ర: ఘంటసాల నాగేశ్వరరావుకొక రకంగా, రామారావుకొక విధంగా పాడ్తారెందుచేత?

జ: మనుష్యులు, గొంతులు వేరేకదా!

జి. సాయిబాబాగిరిరావు కావలి

ప్ర: నిర్మాత కె. ఎం. కె. నాయుడు చిత్రపరిశ్రమను గుడ్‌బై కొట్టినట్లేనా?

జ: జాతీయ బహుమతి వచ్చిందికదా! మళ్ళీ ఒక కథ తయారు చేశారని విన్నాను.

కె. మాల్యాద్రి కావలి

ప్ర: 'శ్రీకృష్ణసత్య'ను 180 రోజులు ఆడిస్తేనే యిస్తానన్నారట. ఆ చిత్రం 80 రోజులుకూడా ఆడేట్టులేదు. మిగతా శతదినాల సంగతేమిటి?

జ: మొదట అలాగే మినిమం గ్యారంటీ అడిగారట. డిస్ట్రిబ్యూటర్లవారు కొందరు వెనక్కు తగ్గారని, ఆ నిబంధన సడలించారని విన్నాను.

ఎ. పెంచలురెడ్డి ఆత్మకూరు

ప్ర: 'దసరాబుల్లోడు'లో నాగేశ్వరరావు వాణిశ్రీతో 'అక్కడ రాధ, గోపి అని పిచ్చిగీతలు గీదావే, అవి తుడిచేసి, ఆ చెట్టు నరికేసి వద్దువురా' అంటాడు. ఉత్తచేతుల్తో చెట్టునెట్లా నరుకుతాడండి?

జ: చారికో గొడ్డళ్ళు దొరకవా అని దీమా కాబోలు!

గౌస్ మొహిద్దీన్ ఆత్మకూరు

ప్ర: 'శ్రీకృష్ణసత్య' విజయవాడ కనకదుర్గ కళామందిరంలో సంవత్సరంరోజులు ఆడిస్తారట; నిజమేనా?

జ: ఆడించవచ్చు.

ఖాదర్‌హుస్సేన్ కావలి

ప్ర: నలుపుతెలుపులో కనకవర్షంగా తీసిన 'శ్రీకృష్ణపాండవీయం' శతదినోత్సవం జరుపుకున్నా పెట్టుబడి దక్కలేదన్నారు. రంగుల్లో భారీయెత్తున నిర్మించిన 'శ్రీకృష్ణసత్య' ఫ్లాప్ అనిపించింది. మరి దీనిగతి?

జ: అంతేనని నా అనుమానం.

బాబులురెడ్డి దామరమడుగు

ప్ర: 'మా వూరు మొనగాళ్ళు' విడుదల యెప్పుడు? హీరో హీరోయిన్లెవరు?

జ: దాదాపు పూర్తయింది. కృష్ణ, విజయలలిత.

సుబ్బారావు అయానిచిరువెళ్ల

ప్ర: శ్రీకృష్ణాంజనేయ యుద్ధం' విడుదల యెప్పుడు?

జ: 'శ్రీకృష్ణసత్య' తీసేసినతర్వాత.

వి. విజయకుమార్ పురిణి

ప్ర: 'శ్రీకృష్ణసత్య' ప్రజలను ఆకట్టుకొనే విధంగా లేకపోవడానికి కారణం రామారావా, దర్శకుడా?

జ: బాధ్యత దర్శకునిదే అయినా, నిర్మాత కూడా కొంత భరించక తప్పదు.

బి. రామారావు జోగిపేట

ప్ర: 'పవిత్రహృదయాలు' నిర్మాత సి. యస్. రాజు నటి గిరిజ భర్తనా?

జ: అవును.

యస్. ప్రభాకర్ నెల్లూరు

ప్ర: రామాయణంలో శ్రీరాముడు ఎప్పుడూ విశ్వరూప సందర్శన మివ్వలేదు. 'శ్రీకృష్ణసత్య'లో రాముడుకృష్ణుడుగా, విష్ణువుగా చంద్రసేనకు దర్శనమిస్తాడు. తాను నారాయణుడని తెలియని రాముడు విశ్వరూపం యెలా చూపించగలిగాడు?

జ: ఇలాంటి అసందర్భాలవల్లనే ఆ చిత్రం భక్తిభావాన్ని కల్గించలేకపోయింది.

ప్రత్యూషామణి నెల్లూరు

ప్ర: అన్ని లక్షలుపెట్టి శ్రీకృష్ణసత్య' తీసి చివరన భారత సంగ్రామంలో సైన్యం బదులు స్కీన్లు పెట్టారే; ప్రేక్షకులు పసికట్టలేరనా?

—తరువ 10 పేజీలో

రాజమండ్రి సబార్డినేటు జడ్జికోర్టులో

E. P. 174 of 71 Sc. 165 of 69

సమ్ముద్రాల లక్ష్మీనరసమ్మ —డి. హో.
మట్టా గంటాలమ్మ —జె. డి. అర్.

పై నెంబరు వారంటు గ్రంథములో 1-వ జె డి. అర్. తాలూకు రాజమండ్రి ఆర్యాపురంలోని యీ దిగువ షెడ్యూలు యిల్లు 8-2-72 తేదిన పైకోర్టువారియెదుట వేలంవేయబడును. కావలసినవారు సదరు తేదిని దర్శిలా తేదీలో వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

— వేలం ఆస్తి షెడ్యూలు —

తూర్పుగోదావరిజిల్లా రాజమండ్రి సబ్ డి. రాజమండ్రి ఆర్యాపురం 7 వార్డు డోరు నెం. 7/223 (15-5-72) తాటియాకుల ఇల్లు 100 చ.గ. 83-61 చ.మీ. హద్దులు: [తూ] శనక్కాయల దొరయ్య [ప-ద] కంకమని నారాయణ [ఉ] రాజవీధి.

—సాధనాల నరసింహమూర్తి, డి. హో. అడ్వకేటు.

రాజాం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. 225 of 1970 E. P. 60 of 1971

చేబోదులు రామయ్య — — — —వాది (డిక్రీహోల్డరు).
బొరమిట్టి నారాయణ వగైరాలు — — —ప్రతివాదులు.

ఈ నెంబరు డి. హో. కి రావలసిన జమలు మొత్తం ఖర్చులనుగాను లక్ష్మీరాయపురం వురఫ్ గుమ్మరాగ్రహారంలోని 2-వ ప్రతివాదికి కర్తయున్ను 1, 3 నుండి 8 ప్రతివాదులకు హక్కున్ను అయిన అప్పారావునాయుడు తాలూకు యీ క్రిందవివరించిన షెడ్యూలుదాఖలా మెట్టపల్లం భూములు పైకోర్టులో 25-1-72 తేది పగలు 10 గం. లగాయతు సాయంత్రము 5 గంటలలోపున వేలంవేయబడును. గాన వలయువారు వచ్చి పాడుకొనవచ్చును.

సర్వే నెం.	జిల్లా	తాలూకా	గ్రామం	భూమివివరం	పట్టా నెం.	సర్వే నెం.	లెటరు	విస్తీర్ణం	శిస్తు	హెక్టార్లు	రిమార్కు
1.	శ్రీకాకుళం	పాలకొండ	లక్ష్మీరాయపురం వురఫ్ గుమ్మరాగ్రహారం	మెట్ట	20	3	19	0-20 పూరా	0-56	0-80	ప్రతివాదులకు విక్రయపు హక్కుగలవు. తనఖాలులేవు.
2.	,,	,,	,,	పల్లం	20	22	9	0-10	0-86	0-140	
3.	,,	,,	,,	పల్లం	23	23	7	0-18	0-54	0-72	
4.	,,	,,	,,	పల్లం	20	24	9	0-28	2-30	0-072	
5.	,,	,,	,,	పల్లం	20	24	22	0-03	0-23	0-12	
6.	,,	,,	,,	మెట్ట	28	11	11	0-27	0-74	0-108	
							మొత్తం	1-06			

ప్రతి	డి. హో. వాల్యు	అమీనా వాల్యు	పర్కారు పాట
1.	40-00	300-00	300-00
2.	60-00	250-00	250-00
3.	108-00	450-00	450-00
4.	168-00	700-00	700-00
5.	18-00	75-00	75-00
6.	54-00	405-00	405-00

ఆర్. వి. సూర్యనారాయణరావు, డి. హో. అడ్వకేటు.



క్రిష్ణ అభ్రక కల్పం

చక్కెరవ్యాధి అను

మధుమేహం (DIABETES)

కాలమార్పువల్ల చాలామంది మధుమేహ వ్యాధివల్ల బాధపడుచున్నారు అట్టివారికి దీర్ఘకాలికమైన ఔషధంలేదు. క్రిష్ణ అభ్రక కల్పం అను మూత్రకోశ జబ్బులను గ్యారంటీగా నయంగావించును. తిరుగు జబ్బు రాజాదు నా 40 సంవత్సరముల అనుభవంవల్ల అనేకమందికివాడి నేటివరకు వారలు శిఘ్రస్థులుగా వాడుచు నెమ్మదిగ యుంటున్నారు. పదిరోజులమందు వెల: రూ 35-00 లు.

కవిరాట్

డా॥ సి. ఆర్. రాజమన్నార్,

హనుమాన్ మెడికల్‌హాలు,

(పోలీసుస్టేషన్ సమీపము),

నవాబుపేట - నెల్లూరు-2

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

O.S. 159/71

వాడాల శ్రీనివాసులు —వాది

సి. ఆర్. సుశీల —ప్రతివాది

నోటీసు

ఈ నెంబరుదావాలో ప్రతివాదికి దావా నోటీసు జారీనిమిత్తం 21-1-72 తేదికి వాయిదావేసియున్నారు. సదరు వాయిదా రోజు పగలు 10 గంటలకు యీకోర్టువారి ఎదుట హాజరయి ప్రతివాది తనకుగల ఆక్షేపణలు తెలుపుకోని పక్షములో ఆమె పరోక్షమున దావా తీర్మానించబడును.

—మోచెర్ల రామకృష్ణయ్య,

వాది అడ్వకేటు.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

E. P. 96 of 71 S. C. 74 of 67

తిక్కవరపు ప్రద్యుమ్నకుమారరెడ్డి మైనరు గార్డియన్ తండ్రి వి కుమారరెడ్డివల్ల జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ పొందు యేజంటు రేపాల సుబ్బరామిరెడ్డి —వాది.

పెల్లంరెడ్డి బాలకృష్ణారెడ్డి —ప్రతివాది.

ఇందువల్ల తెలియజేయడమేమనగా:-

ఇందు క్రింద వివరించిన ప్రతివాది ఆ. షెడ్యూలుదాఖలా ఆస్తిని పైకోర్టువారివల్ల 14-2-72 తేదిన పగలు 11 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు బహిరంగముగా యేలము వేయబడును.

ఆస్థి వివరము: నెల్లూరు రి. డి. ఇలాకా గూడూరు సబ్ రిజిష్టరులో చేరిన నెల్లూరు తాలూకా బంగెపల్లి మజరా జట్ల కొండూరు గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవం గల కోరుమాగాణి సర్వే నెం. 75 జాస్తి విస్తీర్ణం యు 2-65 ట్లు 1-072 హెక్టారులు హమిన్ని యింటికు సంబంధించిన నీటి పారుదల యావత్తు హక్కులన్నూ యుండునాని నా నా జా తి ఫలవృక్షములున్నూ యీ నెంబరున ప్రతివాది శ్రీ గ ర్వమెంటువారికి 29-6-56 అండ్ 11-8-67 తేదులలో వుంచివుండు రెక్కు రిజిస్టరులో ఎ. డి. హా. వాల్యూ రూ 1000 అమీనా కిమ్మతు రూ. 10600 లు.

- జి. వెంకయ్యనాయుడు, అడ్వకేటు.

ఆల్విటాల్

రక్తశుద్ధినిసరములు బలము సుధ్ధసుకానిక్

న్యూటోన్

షుడుపునూగ్రిహాయప్రోపనకుశ్రేష్ఠసమను

డైబిటాల్

మధుమేహమునుసముకాహ్యాముపము

రోజలాక్స్

మలబద్ధకమునుతోలగించుసాధనము

మిద్దెయిల్లు అమ్మబడును

నెల్లూరుటవున్ విజయమహల్ రైల్వేగేటుకు తూర్పు శ్రీనివాస అగ్రహారం మెయిన్‌రోడ్డు నానుకొని సర్వేపల్లిరావ గ్రిడ్డికి పడమరవైపు ఉత్తరపువాకిలిగల వార్డు 16, డోర్‌నెం. 605 షుమారు 60 అంకణములు ఖాళీస్థలముతో రెండు అంకణములుగల 15 అంకణములుగల లాడువేసి మిద్దెయిల్లున్నూ, 6 అంకణములు సిమెంటు రేకుల యిల్లున్నూ, రెండు బోకాయిలున్నూ, కరెంటు, సెప్టిక్‌లెట్రిన్ వసతులుగల మిద్దెయిల్లు అమ్మబడును.

వివరములకు:

ఆదే యింటిలో కాపురముంటున్న

ముంజూరు రామమ్మ.

నరసాపురం డి॥ము॥ కోర్టులో

E. P, 113/70 Sc. 286,65

వన్నె వెంకటసుబ్బమ్మ —డి. హో.

బలసు సీతమ్మ —జె డి.ఆర్

ఈ దిగువ షెడ్యూలుదాఖలా జె. డి. ఆర్. తాలూకు స్థిరాస్తి 24-1-72 తేది పగలు 10 గంటల లగాయతు పైకోర్టువారియెదుట వేలము వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకోవలెను.

షెడ్యూలు: పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం తాలూకా, పాలకొల్లు సబ్ డి॥ లోచేరిన యలమంచిలి గ్రామంతాలూకు జె. డి. ఆర్. కు సంపూర్ణ హక్కుభుక్తములుగల వేలంకావలసిన స్థిరాస్తి వివరం:

1. తిరాయితీ పల్లం ఆర్. యస్. నెం. 379/5 దులో దక్షిణంవైపు 0-60 ట్లులో వుత్తరంవైపు 0-20 ట్లకు హద్దులు: [తూ] బుక్కంశెట్టి వెంకయ్యగారు [ద] నెక్కంటి లక్ష్మీకాంతంగారు, బిలుకూరి వెంకట నారాయణయ్యగారికి విక్రయించిన భూమి [ప] తాళ్ళూరి వెంకటనారాయణయ్యగారు [ఉ] 3-వ ప్రతి భూమి యీ హద్దుల మధ్య యు 0-20 ట్లు చ. డె. 8, చ. మీ. 7.

2. తిరాయితీపల్లం ఆర్. యస్. నెం. 380/4 రు పూరా 0-26 ట్లకు చ. డె. 10, చ. మీ. 48.

3. డిటో డిటో 379/5 లో వుత్తరం వైపు యు 0-50 ట్లకు హద్దులు: [తూ] బుక్కంశెట్టి వెంకయ్యగార [ద] పైనవ్రాసిన 1-వప్రతి భూమి [ప] తాళ్లూరి వెంకట్రాయుడుగారి భూమి [ఉ] కొప్పిశెట్టి వన మయ్య భూమి ఈ హద్దులమధ్య 0-50ట్లకు 20 చ. డె, 17 చ. మీ గల భూమిన్ని యిందలి నానావిధ ఫలవృక్షములన్నూ సహా వేలంవేయబడును. లావాదేవీలు ఏమిన్ని లేవు.

వాదికిమ్మతు:	అమీనా కిమ్మతు:
1. రూ. 800	రూ. 700
2. రూ. 1040	రూ. 1000
3. రూ. 2000	రూ. 1800

—యస్. మాధవరావు, అడ్వకేటు

పార్వతీపురం డి॥ము॥ కోర్టులో

Cl. 729/69-70 EP 148/71

Secretary, Co-op Bank Parvatipuram —D Hr.

1. వెలగాం వెంకట శివప్రసాదరావు, 2. సాలికి అప్పారావు, 3. యీ. కాశమ్మ —జె. డి.లు

ఈ నెంబరు 3వ జె.డి.కి హక్కయిన పార్వతీపురం దరి వెలగాంగ్రామంలో కోవెల వీధిలో వెంకటేశ్వరస్వామి ఆలయమునకు దక్షిణ భాగములోయున్న పెంకుటియిల్లు యిస్తిపోరు వరకులోడించి 21-2-72 తేదిన పగలు 11 గం. లగాయతు సాయంత్రం 5 గం. వరకు పైకోర్టులో వేలం వేయబడును. గాన, వంయువారు పైతేదిన పైకోర్టులో హాజరై వేలం పాడుకోవలసిందని యిందుమూలంగా ప్రకటన చేయడమయినది.

—నేమాని వుమామహేశ్వరరావు,

డి. హో. అడ్వకేటు.

వారం...వారం... (శివ పేజి కొరవ)

ఉపయోగించకుండా వుంటాడా?

, , ,

మరొక పటన విపరీతమైనది- శెరకోలో జరిగినది. ఒకచోట రెండుమతాలకు సంబంధించినవారిమధ్యసంఘర్షణవచ్చింది.

మొదటి సంఘర్షణలో మతం కంటె ఎక్కువగా రాజకీయం ప్రవేశించిందని అంటున్నారు. కాంగ్రెస్ మంత్రి (గృహమంత్రి) మార్క్సిస్టులపై ఆరోపించాడు. ముస్లింలీగ్ సైతం వారిపై ఆరోపిస్తున్నది. నిజం నిలకడమీద గాని తెలియదు ఎవరు చేయించినా, ఈ అల్లరి చాల దారుణమైనది.

మతంలో ఆవేశం వున్నదనే భావంతో అధ్యాత్మిక ధోరణిని ప్రోత్సహిస్తూ బలమైన సంఘటన గల మతాలశక్తిని తగ్గిస్తూ, మతంతో సంబంధంలేని రాజకీయాన్ని ప్రోత్సహిస్తే, రాజకీయంలోకి వచ్చి ఆవేశం, కుట్ర, తంత్రం అన్నీ దూరినవి. ఇక మానవాళి జీవించేదెట్లా? దుష్టమైన మతంవద్దు, గతంవద్దు, రాజకీయంవద్దు గీజకీయంవద్దు అని కృష్ణశాస్త్రి వలె ఆక్రందించవలసిందేనా? ఈ విధంగా తన్నుకుని తలకుపోసుకుని ఆఖరున ఒక కుదురైన బుద్ధితో మనిషికి హితవైన మతాన్నీ, రాజకీయాన్నీ ప్రజలు సాధించుకుంటారేమో?

ఈ సందర్భంలో బాంగ్లాదేశ్ తాత్కాలిక అధ్యక్షుడైన సయ్యద్ నాజరుల్ ఇస్లాం చెప్పింది వినదగినది: "వేర్వేరు మతాలకు చెందిన సంఘాల సోదర భావాన్నీ పరస్పర గౌరవాన్నీ విచ్ఛిన్నం చేసేశక్తులను మా ప్రభుత్వం సహించదు. పరమ మూర్ఖులు-దుర్మార్గులు అయిన పాక్ ఆక్రమణ సేనలు మసీదులను, ఆలయాలను, గురుద్వారాలను, బౌద్ధారామాలను, క్రైస్తవ మందిరాలను అన్నింటినీ నేలమట్టం చేశారు. వాటిని పునరుద్ధరించడానికి పూనుకున్నాము. ఇది మా ప్రథమ కర్తవ్యం. బాంగ్లాదేశ్ సెక్యులర్ రాజ్యమే. అంటే అటువంటి రాజ్యంలో మతాలు వుండవని అనుకోరాదు. సెక్యులర్ తత్వ సారాంశం ఏమంటే అన్ని మతాలకు పరిపూర్ణమైన స్వేచ్ఛ వుంటుంది."

తప్పు మతంలోలేదు, మతిలో వున్నది. తప్పు రాజకీయంలోలేదు, నడవడిలో వున్నది. గాంధీజీ మతాన్ని ఆదరించినాడు, అధ్యాత్మిక భావన కలిగివుండినాడు, తన్ను తాను వైశ్య సాధనమని యెంచుకున్నాడు. రాజకీయం నడిపినాడు. ఆయన మతంలో మచ్చవుండెనా? ఆయన నడిపిన రాజకీయంలో ద్రోహం వుండెనా?

"స్థిరమైన నడవడి జనుల కందరకు వలయు"-అదే సత్యం.

, , ,

ఇక ఒరిస్సా కథనం. అది మరీ ఘోరం. అక్కడి రాజకీయవేత్తలను పిచ్చాసుపత్రికే పంపవలసిన పరిస్థితి వచ్చింది. వార్తన్యం-రౌడీయిజం పిరికితనం లక్షణాలు. అధికారంలోవున్న వారిపై రౌడీయిజం - దానికి దౌర్జన్యంతో అధికారుల జవాబు-సరికి సరి పడ్డారు! ఇదేనా రాజకీయమంటే? అందరూ, మళ్ళీ ప్రజా ప్రతినిధులు - పార్టీలకు నాయకులు.

ఒరిస్సాను పాలించే వక్షాల తత్వం మాకు గిట్టదు. అట్లే ప్రజలకు గిట్టకపోతే, వాటిని దించేమార్గం వున్నది. అది చేతగాక నిరసన ప్రదర్శనంచేసి అందులో పాల్గొన్నవారిని కంట్రోల్ చేయలేక, రాళ్ళవర్షంతో లాఠీల వర్షాన్ని ఆహ్వానించారు మిగిలిన పక్షాలవారు. లాఠీల ప్రయోగంలోకూడా ఒక పద్ధతి వున్నది. కాని భువనేశ్వర్ రక్షక భటులకు ఒకే పద్ధతి ఎరిక-తల పగలగొట్టడమే అప్పుడే అది లాఠీచార్జి అనిపించుకుంటుందేమో?

మన రాజకీయపార్టీల చర్యలు చూస్తూ వుంటే 'ఛీ' అనవలసివస్తున్నది. దేశ భవితవ్యం వీరి హస్తగతమై వుంటుందా, పోతుందా?

వీలిం కాదం వెళ్ళే మార్గం వీదైనా వుందా? ఇందుకేనా గోరాపార్టీరాహిత్యం అనేది? పార్టీ అంటేనే దానిపోకడ అసహ్యమైనది- వంకరాదు-పార్టీల ప్రపంచంలో దేశహితం, జనహితం మృగ్యం- ఎంత సేపటికీ పార్టీలు తమ వంకరమార్గాన ప్రజలను తిప్పుకునేయత్నం చేస్తాయి- అసలు పార్టీలంటేనే వంకరటింకర-ఇతర దేశాల్లో పార్టీ లున్నమని మనం తెచ్చుకున్నాము. అయినా, కడకు జాతీ-మనమైనా పార్టీగాడత లేకుండా మార్గసృష్టి చేసుకోలేమా?-అని గోరా అంటారు. దివరకు మిగిలేదంతేనా?

, , ,

పైన ప్రస్తావించిన ఘటనలకంటె ముందుగా పశ్చిమ బంగాళంలో ఒక దారుణవర్య జరిగింది. ఇందిరాకాంగ్రెస్ వారు, మార్క్సిస్టులు కొట్టుకున్నారు. కర్ఫ్యూ అమలు జరిగింది. పార్టీలు గూండాల వశమైనవి. తన్ను కదావడమే వారి కార్యక్రమం. బాంగ్లాదేశ్ కాంక్షీకు లింకా పూర్తిగా మరలిపోలేదు. ఇంజనీరింగ్ పరిశ్రమ అక్కడ బలంగా వున్నది. శాంతి లేకుంటే అది నడవదు. నడవకపోతే రక్షణ కార్యక్రమం దెబ్బతింటుంది.

ఈ సమయంలోకూడా పశ్చిమ బంగాళంలో పార్టీలకు బుద్ధి రాకపోతే అవి పార్టీల క్రింద లెక్కేనా?

ప-బంగాళం శాపగ్రస్తమైనదా? రవీంద్రుడు, జగదీశ్‌బోస్, చిత్తరంజన్‌దాస్, సేన్‌గుప్త, సుభాష్‌చంద్రబోస్, శరత్ బోస్, వంగ విప్లవజ్యోతి-వీరన్నీ కలిసి తూర్పును పావనం చేసినవి. బాంగ్లాజ్యోతి ధగద్ధగాయమానంగా వెలిగిపోతున్న దక్కడ. బుగ్గినుంచి ఆ వెలుగు లేచి వచ్చింది. వరమటనో? కలహమే జీవనం-తన్నుకదావడమే రాజకీయం - అంతా విశండం, విషమం, మహోపద్రవకరం. ఈ రాష్ట్రానికి విమోచనంలేదా?

విట్టకుధ్యాహ్నమప్పుడు దిమ్మ దీకటి అంటే ఇదేనేమో?

ఎంతసేపటికీ అపాయం మనల్ని అవరిస్తూవుంటే, మనం మరపున్నులవలె ప్రవర్తిస్తాం. అది తొలగిందా, మళ్ళీ మొదలు, పరస్పరం పైశాచిక వైఖరి బుద్ధిమంతులైన వారు ఈ వాద్యానికి చికిత్స చేయాలెను ఇది తరుణం.

రైతులోకం

(4 వ పేజికొరవ)

★ ఇప్పుడు విత్తనాలను శుభ్రమైన కాగితంమీద ఆరబెట్టాలి. అవి గట్టి పడతాయి. వాటిని సాధ్యమైనంత త్వరగా నాటాలి. అవసరమైతే ఈ విత్తనాలను (20 సెంటిగ్రేడు కన్న తక్కువ ఉష్ణోగ్రతలో) చల్లనిచోట వారం రోజులు నిల్వ వుంచవచ్చును.

25 కిలోల దాక విత్తనాలకు బ్యాక్టీరియల్ కల్చర్ పూతపనిని వెడల్పాటి పాత్రలో, చేతితో చేయవచ్చును. అంత కన్న ఎక్కువైతే సిమెంట్ మిక్సర్‌ని గాని, రివాల్వింగ్ డ్రమ్మునుగాని వాడాలి.

రైజోబియం కల్చర్ కావాలంటే....

వేరుసెనగలు, బెర్సీము, వేరుశెనగ, కందులు, పెసర, బఠాణీలు, శేంధా, సెనగలు, లూసర్న్, ఉద్దులు (మినుములు) సోయాబీన్, అలసందలు-ఈ పైర్లకు రైజోబియం (బ్యాక్టీరియల్) కల్చర్ కావాలి అంటే "హెడ్, డివిషన్ ఆఫ్ మైక్రో బయాలజీ, ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ - 12" - కు రాయండి.

అయితే, విత్తనాలు చల్లడానికి ఒకటి రెండు నెలలు ముందుగానే రాయాలి. ఆర్డర్లతోపాటు ఎకరా పైరుకు 3 (మూడు) రూపాయల చొప్పున పంపాలి. ప్యాకింగ్, పోస్టేజి ఛార్జీలను వి. పి. పి. ద్వారా వసూలు చేస్తారు.

కల్చర్ కోసం ఆర్డర్లు పంపేటప్పుడు ఏ పైరు కోసం అన్నది తెలుపాలి.

[ఎన్. బి. యు]

చిత్రజగత్

(9 వ పేజికొరవ)

పిరాలిమన్యు చిత్రాల్లోకన్నా కూడా గొప్పగా లేదు. ఎన్. టి. ఆర్. నటించిన పాత కృష్ణుడే బాగున్నాడనిపిస్తుంది.

చిత్రంలో అనేక సంఘటనల్ని గురించి గుర్తించి తీయటంవల్ల ఏమాత్రమూ పరిపక్వత చెందలేదు. ప్రతిదీ నిరసంగానేవుంది.

ఘంటసాలకు సత్కారం

విదేశయాత్ర చేసివచ్చిన ఘంటసాల వెంకటేశ్వరరావును ఆయన దగ్గర అసిస్టెంట్లుగావుండి మ్యూజిక్ డైరక్టర్లయిన ఎం. రంగారావు, విజయాకృష్ణమూర్తి, టి. గోపాలం, పామర్తి, రమేష్‌లు జనవరి ఒకటోతేదిన నాగయ్యగారి అధ్యక్షతన చిన్న సత్కారసభను ఏర్పాటుచేశారు. బి. ఎన్. రెడ్డి అద్భుత ప్రసంగించారు.

ప్రశ్నోత్తరావళి

(9 వ పేజికొరవ)

జ: దానికంత ఖర్చుచేయడం అనవసరమనుకొని వుంటారు.

ఐ. దయాకరరెడ్డి బుచ్చి

ప్ర: చలం సమర్థుడైన హాస్యనటుడైవుండి, అతని చిత్రాలు విజయవంతమౌతున్నా నిర్మాతలు పద్మనాభం, రాజబాబు కోసమే యెగబడ్డారెందువల్ల?

జ: చలాన్ని భరించే నిర్మాతలుండొద్దూ? అతనూ విజయవంతమైన నిర్మాతేకదా!

రాజా నెల్లూరు

ప్ర: 'శ్రీకృష్ణసత్య'లో రామారావు అద్భుతంగానటించాడు. కలెక్షన్సులో 'దసరాబుల్లోడు'ని మించుతుంది, ఏమంటారు?

జ: కలెక్షన్సు బాగున్నాయిగాని, టాక్ పూర్‌గా వుంది.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

గూడూరులో

ఇల్లు విక్రయం

గూడూరు నెహ్రూనగర్ 15/232 నెంబరు యిల్లు విక్రయించబడును.

ఖాళీస్థలం 62 అంకణములు

కట్టుబడి స్థలం 22 ,,

ఎలెక్ట్రిసిటీ, ప్రత్యేకబావి, సెప్టిక్ లెట్రిన్ ప్రత్యేక కాంపౌండ గోడ కలవు. ఇంటిని రెండుభాగములుగ్గా వాడవచ్చును. షుమారు ధర (40,000-00) వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి-—

మైలవరపు సుబ్రహ్మణ్యంబి.ఎ.,

11/304, అట్రేవరణంవారి వీధి,

సంతపేట – నెల్లూరు (ఆంధ్ర)

పసిరికలు-

-కామెర్లు

భయపడపనిలేదు

డాక్టర్ సి. రామయ్యంగార్

రంగనాయకులపేట – నెల్లూరు.

పల్లెల వార్తావళి (నవపేజీకొరవ)

ఎల్. సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఆర్. వెంకటరత్నం, ఎ. సుబ్రహ్మణ్యం, ఎం. తిరుపతి గారలు వుపన్యసించారట. ఈ సందర్భంలో యు. సుబ్బరాయుడు అధ్యక్షుడుగా, పిహెచ్. వెంకటసుబ్బయ్య కార్యదర్శిగా యువజన మండలి ఏర్పడిందట.

కొడవలూరు దేవాలయాలు

పోటుకాలంవాటి విష్ణు, ఈశ్వరాలయాలుకాక, మరో రెండు ఆలయాలుకూడా వున్నాయి. వీటికి 40 ఎకరాల ఆస్తివుంది. ఒకర్చకస్టీ, ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ఒక వాచ్‌మాన్ వున్నారు. కాని పదిమాసాల నుండి ఈ ఆలయాల్లో దీపంపెట్టే దిక్కుకూడాలేదు. నవరాత్రులలోకూడా చీకటే! ఈ ఆలయాల్లో విగ్రహాలకూడా దొంగిలింపబడ్డాయట. పీచర్యాలేదట. నోయలేని దేవాలయాల్ని దుస్థితిని చూడలేక వ్రాస్తున్నానని అంటున్నాడు గ్రామస్థులొకరు. దేవాలయాలకు సంబంధించి పీడువ్రాసినా, ఎంత అరచినా చెవిటివాని భాదినట్లే! అయినా ఆసిస్టెంటు కమీషనర్‌గారు కొడవలూరు భక్తుల ఆవేదనను గమనించగలరనే ఆశిస్తాము.

కలిచేడు గనుల్లో మంత్రిణి పద్మాభాస్కరరెడ్డి

ఇటీవల మంత్రుల రాకపోకలు చడీచప్పుడు లేకుండా జరిగిపోతున్నాయి. మునుపటి ఆర్భాటాలు, ఆడంబరాలు, ఉత్సవాలు, ఊరేగింపులూ చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. సంతోషించదగిన సంగతే యిది!

6 తేది గనుల మంత్రిణి శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి మైకాసందర్శించారు. కలిచేడు సీతారామా మైకామైన్ భాగస్తులు శ్రీ అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి, శ్రీ మారంరెడ్డి రామరావువరెడ్డి మంత్రిణికి స్వాగతం చెప్పారు.

పద్మాభాస్కరరెడ్డి విద్యావతి; తన శాఖను గూర్చి క్షుణ్ణంగా తెలుసుకోవాలనే ఆసక్తివున్నామె. మైకా ఫ్యాక్టరీ, మైను శ్రద్ధతో పరిశీలించారు. మైనులో దాదాపు మైలుదూరం యిసుప నిచ్చెనల మీదవెళ్ళి, వుత్సాహంతో మైనింగు వివరాలు తెలుసుకున్నారు.

తర్వాత మైకాఫ్యాక్టరీవద్ద గనికార్మికులందరితో దిన్నసభ జరిగింది. గని మేనేజరు శ్రీ సి. కాలకృష్ణారావు మంత్రిణికి మైకాలో మలచిన ఇండియా మ్యాప్‌ను బహూకరించాడు. మైన్ సూపరింటెండెంటు శ్రీ కె. వి. యస్. రాము మైకావ్యాపారపు యిబ్బందులను వివరిస్తూ మంత్రిణికి ఒక వినతిపత్రం యిచ్చాడు. మైకా కార్మికులు, వుద్యోగుల రక్షణకై విరాళాలిచ్చారు. సీకారామా మైకా మైను యజమానులు రు 3000; కార్మికులు, వుద్యోగులు ఒక్కరోజు తీతం రు 3000 లు; వెంకటేశ్వర మైకా కార్మికులు రు 190, జయనారాయణ కార్మికులు రు 190, తలపూరు కాలడుర్గ గౌరిశంకరమైకా కార్మికులు రు 245, భానుకిరామ మైకా కార్మికులు రు 329 లు విరాళమిచ్చారు. కార్మికుల మర్మబలంలోంచివచ్చిన యీ విరాళాల్లో ప్రతి రూపాయీ విలువగట్టలేనిదికదా!

పద్మాభాస్కరరెడ్డిగారు కార్మికుల వితరణము, వుదారాన్ని శ్లాఘించారు. యాజమాన్యానికి, కార్మికులకు మధ్యవున్న సుహృద్భావ సంబంధాలకు హర్షం వ్యక్తం చేశారు.

విద్యానగర్ సారస్వతసభ

నైద్లు, మేడీటీలు మన కాలేజి చదువుల్ని, విద్యార్థుల అభిరుచుల్ని శాసిస్తున్న యీ రోజుల్లో - యే కాలేజిలోనైనా ఒక సారస్వతసంఘం, ఒక సాహిత్యసభ ఏర్పాటయితే గొప్పవిశేషంగా పరిగణించాల్సి వస్తుంది. విద్యార్థుల్లో సాంస్కృతిక వికసనం కల్గించడానికి జరిగే ప్రతిప్రయత్నాన్ని మేము అభినందిస్తాం; అభిలషిస్తాం.

గత 31 తేది విద్యానగర్ ఎన్.వి.కె. ఆర్. కాలేజి అంధ్ర సారస్వత సంఘం చక్కని సాహిత్యవేదికను నిర్వహించింది. సంఘాధ్యక్షుడు శ్రీ యం. ప్రసన్నాంజనేయులు అధ్యక్షించారు. పోతన భాగవత వైశిష్ట్యాన్ని, భక్తి భావ పోషణనుగూర్చి కుమారి యం. శారద వుపన్యసించారు.

'అంధ్రనాట్యంలో కరుణరసం' అనే అంశంమీద పరిశోధనచేసి, డాక్టరేటు తెచ్చుకున్న శ్రీ యన్. రాధాకృష్ణ తన పరిశోధనగూర్చి విపులంగా చర్చించారు. అన్ని రసాలకంటే కరుణమే పాఠకుల హృదయాలను ఆర్ద్రం చేయగలదనీ; అందువల్లనే ఆంగ్ల సాహిత్యంలో ట్రాజిడీలకు మహోన్నతస్థానం లభించిందనీ; ఉత్తర రామ చరిత్రలాంటి సంస్కృత గ్రంథాల్లోను, భాగవతాది ఆంధ్రగ్రంథాల్లోనూ కరుణరసపోషణ యే విధంగా జరిగిందో వివరించారు. సంఘ కార్యదర్శి కుమారి యన్. నిర్మల వందన సమర్పణంతో సభ ముచ్చటగా ముగిసింది.

వరికుంటపాడు పంచాయితి భవనం

నిఁబమూరు సమితి వరికుంటపాడు పంచాయితి కొత్త కార్యాలయ భవనానికి మంత్రి శ్రీ తోట రామస్వామి 5 శేప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వ సహాయం వగైరాలేకుండా పంచాయితి కేవలం తన స్వశక్తితోనే 8 వేల రూపాయల్తో నిర్మించుకున్న భవనమిదిచనేత మంత్రి శ్రీ వెంకురామానాయుడు సభకు అధ్యక్షతవహించారు. వరికుంటపాడుకు త్వరలో ఎలక్ట్రిసిటీ యిప్పించే ప్రయత్నం చేయాలని నాయుడుగార్ని శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి కోరారు. నిఁబమూరు సమితి అధ్యక్షుడు శ్రీ ఆ. కొండవనాయుడు వరికుంటపాడు సర్పంచ్ యస్ వెంకట నరసయ్యను అభినందించారు. ఎం. ఎల్. ఎ. శ్రీ ధనెంకుల నరసింహం ఉదయగిరి లాంటి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించాలన్నారు.

పంచాంగం

మకర సంక్రమణ ఫలం

72 జనవరి 14 శేదీరాత్రి గం. 9-17 నిమిషములకు రవి సింహరాశియందు మకరప్రవేశ మైనందున ఫలితవిచారణ, మానవ జీవికావనర వివిధవిధ వరికరాదులు ఉత్పత్తి అధికముగా పెంపొందగలవు. దేశములో పరస్పర అవరోధ అంతరాయ క్లిష్ట సమస్యలు నిమగ్నమౌతున్నను అభివృద్ధికర సంవదకు లోటులే కనిపించవు. ధన ధాన్యములు సంతృప్తికరముగా వుండుటకు యీ 72 సదవకాశము కలిగియున్నది.

పుణ్యకాలం

15-1-72 శేది ఉదయం ప్రభృతి మధ్యాహ్నం గం 1-20 లకు స్నానదాన తర్పణములు చేయనలెను.

జనవరితిథులు

15 శని	చతుర్దశి	సా. 4-18	గం వ.
16 ఆది	అమావాస్య	సా. 4-29	,,
17 సోమ	మాఘ పా.	సా. 4-23	,,
18 మంగళ	విదియ	మ. 3-20	,,
19 బుధ	తదియ	మ. 2-02	,,
20 గురు	చవితి	మ. 12-18	,,
21 శుక్ర	పంచమి	ఉ. 10-16	,,

—నిమ్మగడ్డవేంకటేశ్వరశాస్త్రి.

జమీకారైతు

సంవత్సరం చందా	రు. 15-00
6 మాసములకు	రు. 8-00
విడిప్రతి	రు. 0-30

కర్నూలు ప్రిఁడిఁముఁ కోర్టులో

S. C. 227 of 66 E. P. 71 of 71

గుండా సుబ్రహ్మణ్యంశెట్టి —వాది.

శేగిరెడ్డిగారి సుబ్బారెడ్డి —ప్రతివాది

పైకోర్టువారియెమట షెడ్యూలు అస్తి 16-2-72 తేది వీలము జరుగును. సవాలు దార్లు వచ్చి సవాలుచేయవలయును.

షెడ్యూలు: కర్నూలుజిల్లా ఓర్వకల్లు సబ్ డిస్ట్రిక్టు బ్రాహ్మణపల్లె గ్రామములోని ప్రతివాది తాలూకా అస్తి స. నెం. 57 పైకియ 4-04 క్లు (1-625 హె) శిస్తు రూ. 8-27 లు, చెక్కులంది [తూ] పెద్ద వెంకటస్వామి చేను [ప] కుర్య మారెన్న చేన; [ద] కాలువ; [ఉ] సర్కారు బాటు; వాది మదింపు రూ. 500 లు. అమీనా మదింపు రూ. 1000 లు.

ఈ భూమిపై గవర్నమెంటుకు వీలాటి పన్నులు, బాకీలులేవు.

—బి. రామసుబ్బారెడ్డి,
వాది అడ్వకేటు.

A. P. State Electricity Board
Operation Division Kavali

TENDER NOTICE

Sealed tenders for the works noted below will be received by the undersigned upto 3 p m. on 24-1-72 and will be opened at 3-15 p m. on the same day.

S.No.	Spn. No,	Name of work	Apprx.Value	E M.D
1.	10/71-72	Transport of different materials from N. T. S. and stores, Gudur to various places in podili and cluster Sub-division.	Rs 25,000/-	Rs 625/-

Detailed tender specifications referred to above can be had from the office of the Divisional Elecl. Engineer / Operation/ Kavali on any working day during working hours from 18-1-72 to 24-1-72 (up to 12 p. m. only) on payment of Rs. 5-15 per specification in cash only. Remittance towards cost of tender specification will not be refunded in any case.

S. S. RAO
Divisional Elecl. Engineer, Operation,
Kavali, Phone No ; 78.

వేలాది సంవత్సరాల పురాతన సంస్కృతి, సంప్రదాయాలు మనవి. సత్యము, ధర్మముపట్ల మనకు అచంచలమైన విశ్వాసంవుంది. ప్రపంచంలో ఏదేశంకూడా, అది పైనికంగా, ఆర్థికంగా ఎంత బలవంతమైనదైనప్పటికి భారతదేశాన్ని, అది విశ్వసించిన లక్ష్యాలనుంచి మళ్ళించలేదు.

శ్రీమతి ఇందిరాగాంధి,
ప్రధానమంత్రి.

PHILIPS

త్వరపడుడు!


సంక్రాంతికి

మా శుభాకాంక్షలు

ఉచితము లెదరుకేను ఉచితము

MODEL No. 15 RL 311

ప్రిన్సు డిలక్సు II
రెండు బ్యాండ్లు
సర్వప్రపంచ శ్రవణతగల సెట్టు
అన్ని స్టేషన్లు వినగలరు.
రూ. 210 లు
పన్నులధికము.



ఈ ఫిలిప్సు రెండుబ్యాండ్ల ట్రాన్సిస్టరును
1-1-72 తేదినుండి 16-1-72 లోగా కొన్నవారికి
లెదరుకేసు ఉచితముగా యివ్వబడును.

సాయినాథ్ అండ్ కో.,
ట్రంకురోడ్డు (ఫోన్: 78) నెల్లూరు.

★ భూమికి బలము ★

★★ పైరుకు ఆరోగ్యము ★★

★★★ రైతుకు ఆదాయము ★★★

జి. ఇ. బి. 24 అడుగుకు

సహజమైన ఎరువులు

ఎముకల పిండి

ఎముకల జివ

ఎక్కువగా వాడి ఎక్కువ లాభం పొందండి!

ఆంధ్ర బోన్ మీల్ కంపెనీ

ఫ్యాక్టరీ: కొడవలూరు ఆఫీసు: నెల్లూరు-2.

24 — ఫోన్ — 67.

నెల్లూరు ప్రి. డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

E. P. no. 91 of 1971

S. C. S. no. 9 of 1971

అంబటి శేషమ్మ —వాది (D. H.)
అలకుంట పోలమ్మ —ప్రతివాది (J. D)

ప్రతివాది తాలూకు క్రింది షెడ్యూలు ఆస్తిని తే 18-1-72 దిన పై కోర్టువారి ఎదుట వేలం వేయబడును.

షెడ్యూల్: నెల్లూరు రి. డి. జిల్లా నెల్లూరు. సబ్. రి. లో చేరిన నెల్లూరు తా॥ ఊప్పుటూరు గ్రామంలో ప్రతివాదికి హక్కు అనుభవం గల (1) పట్టా నెం. 67 రు దాఖలా కోరు మాగాణి సర్వే నెం. 62/1 యం - 74 ట్లు శేర 0-299. హెక్టార్లు.

వాది కిమ్మత్తు. రు. 1000/-
అమీనా కిమ్మత్తు రు. 1500/-

2) డిటో గ్రామంలో ప్రతివాది తాలూకు ఇండ్ల స్థలములకు హద్దులు. తూ రావూరు యానాదయ్య, ఉ వెంకయ్యగార్ల ఇండ్లస్థలం. ద. వంటకాలువ. ప. వజ్రా వెంకటశేషమ్మ, సుం. వెంకటసుబ్బయ్య స్థలం ఈ. రాజవీధి కొంతవరకు, సుం. వెంకటసుబ్బయ్య స్థలం. ఈ హద్దులలోని 40 అంకణములు శేర 267-560 చ మీ.

వాది కిమ్మత్తు రు. 200/-
అమీనా కిమ్మత్తు రు. 500/-

— బెల్లంకొండ రాఘవాచారి
వాది అడ్వకేటు.

విశాఖపట్నం సబ్ జడ్జికోర్టులో

S. C. 158 of 70 E. P. 138 of 71

రాధాబిట్ప.డు కంపెనీ రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటరు శ్రీ బి. క్రిష్ణారావు —డిక్రీహోల్డరు.

1. గంటిసివరామయ్య, 2 శ్రీమతి గ. టి వెంకటరత్నం —జె. డి.లు

ఈ నెంబరులో కోర్టు వారి వుత్తరువు ప్రకారం యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి జప్తుచేయింది తే 29-3-72 పగలు 11 గంటలు లగాయితు సాయంత్రము 5 గంటల వరకు పై కోర్టువారియెదుట వేలాం కాబడును కాన సదరు తేదిన కోర్టుకు హాజరై పాడు కొనవలెను. అని యిందు మూలముగా తెలియపరచడ మైనది.

షెడ్యూలు: విశాఖపట్నం డి॥ విశాఖ పట్నం సబు రి॥ యిలాకా విశాఖపట్నం కొత్తఅగ్రహారంలో ప్రతివాదులకు హక్కు కలిగి వారిస్వాధీనంలో నున్నటువంటిని వార్డు నెం. 20-109-3 గలిగినటువంటి పెంకుటి డాబాయిల్లు[తూ-ప]సుమారు గ॥ 100లు శేర 91-44మీటర్లు[ఉ-ద]సుమారు గ 50 లు శేర 45-72 మీటర్లుకొల్తలున్నటు వంటి ఇల్లుకు జప్తుఅయి వేలంకావలెను.

(తూ) అల్లూరి లక్ష్మినరసమ్మగారి యిల్లు
(ద) గంటి వెంకటరత్నమ్మగారి యిల్లు
(ప)నూకల అప్పలనరసింహంగారి యిల్లు
(ఉ) నీలవ అప్పల నరసమ్మగారి యిల్లు
సుమారు కిమ్మత్తు 5000-00

—బి. వి. సుబ్బారావు. అడ్వకేటు.
విశాఖపట్నం, తేది 29-12-71.

మా ఖాతాదారులకు
సంక్రాంతి శుభాకాంక్షలు

చాముండీశ్వరీ ఫెర్టిలైజర్సు అండ్ కో.,
జేమ్సుగార్డెన్సు (ఆత్మకూరు బస్టాండు వద్ద)
ఫోన్. 1001. నెల్లూరు-2.

ఐ. ఓ. యఫ్. సి. వారి;

తవుడు

మీ పశువులకు పుష్టికరమయినది. బలవర్ధకమైన పోషకపదార్థములు. ప్రొటీన్సు 15% ఆయిల్ 2% కలిగివున్నది. నున్న ధర కంటె తక్కువ. తూము. రూ. 2-56. మా వద్ద అన్ని రసాయనిక ఎరువులు, తెగుళ్ళ మందులు సరసమైన ధరలకే లభించును.

గమనిక: ప్రస్తుతమువున్న షాపు ప్రక్కన రెండవ ఇంటికి మార్చబడినది.

తేబూరు కృష్ణారెడ్డి,
మేనేజింగ్ పార్టనర్.

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఫోన్ నెం. 532.

ది పేపర్ క్రాఫ్ట్స్

అకౌంటు బుక్సు - నోటుబుక్సు తయారుచేయువారు.
16/99 అత్తితోట అగ్రహారం - నెల్లూరు.

—: పార్టనర్సు :—
టి. కె. నాయుడు ఎం. ఎ., టి. రంగనాథము.

— సోల్ సెల్లింగ్ ఏజంట్సు —
ఎస్. ఐ. యస్. ఆర్. స్ట్రాబోర్డ్సు,
(ఆంధ్ర, మైసూర్, కేరళ).

రైతుసోదరులకు మా సంక్రాంతి శుభాకాంక్షలు

M/s. వినాయక ఫెర్టిలైజర్సు
(ఆత్మకూరు బస్టాండు సమీపమున)
జేమ్సుగార్డెన్సు - నెల్లూరు-2.

మావద్ద యూరియా, సల్ఫేటు, కాంప్లెక్సు, గెమాక్సిన్, పైర తెగుళ్లమందులు,

మరియు

అన్నిరకములైన హైబ్రిడ్ సజ్జ, జొన్న, కూరగాయల విత్తనములు సరసమైన ధరలకు లభించును.

— పార్టనర్సు —
గండవరపు శ్రీనివాసులురెడ్డి,
వల్లభనేని పార్థసారథి.

ఫోన్: 270

నెల్లూరు ఫైనాన్సుకార్పొరేషన్

తమ కార్యాలయమును కస్తూరిదేవినగర్ నుండి

అరబిందోనగర్ (జిల్లాకోర్టు ఎదురు) కు

1-2-1972 నుండి మార్చుచున్నారు

ఖాతాదారులు గమనించ ప్రార్థన.

పదిహేనేళ్లుగా రవాణా యజమానులకు సేవజేస్తున్న తమరు
ఇకముందుకూడా తమ ఆదరాభిమానాలను అందివ్వగలరని
ఆకాంక్షించుచున్నారు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)